


జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక



TV6 NATIONAL NEWS CHANNEL



సంపుటి : 05 సంచిక : 233 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం - 25 - జనవరి- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## తిరుమల వెళ్లే వారికి అలర్ట్..



తిరుమల: ఈ ఏడాది రథసప్తమి ఫిబ్రవరి 4వ తేదీన వచ్చింది. రథ సప్తమికి భక్తులు భారీగా తరలి వచ్చి శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటారు. ఇందుకు సంబంధించి తిరుమలలో టీటీడీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఆలయంలో చేసిన ఏర్పాట్లను టీటీడీ ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పరిశీలించారు.

## అత్యల్పంగా రూ.1.50 లక్షలు పలికిన ధర



పశ్చిమ డివిజన్ పరిధిలోని ఖాళీ ప్లాట్ల వేలం

24 ఖాళీ స్థలాలకు గాను 23 స్థలాలకు వేలంపాట

కూకట్‌పల్లి : కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (కేపీహెచ్‌బీ) పశ్చిమ డివిజన్ పరిధిలోని ఖాళీ ప్లాట్ల వేలంపాట ఈరోజు జరిగింది. తెలంగాణ హౌసింగ్ బోర్డు ప్లాట్లను వేలం వేసింది. చదరపు గజం అత్యధికంగా రూ. 1.85 లక్షలు పలికింది.

## రాజమండ్రి ఎయిర్‌పోర్టులో ప్రమాదం



రాజమండ్రి, జనవరి 24: రాజమండ్రి విమానాశ్రయంలోని నూతన టెర్మినల్ భవన నిర్మాణంలో ప్రమాదం చోటు చేసుకుంది. క్రెయిన్ వైర్ తెగి టర్మినల్ భాగం కిందపడింది. ఈ ప్రమాదంలో ఒక కార్మికుడికి గాయాలైనట్లు తెలుస్తోంది. ఇటీవల నూతన టెర్మినల్ భవన నిర్మాణాలను పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పరిశీలించిన విషయం తెలిసిందే. అయితే కొద్ది రోజులకే నూతన టెర్మినల్ భవన నిర్మాణం వద్ద ఈ ప్రమాదం జరిగింది. రాజమండ్రి ఎయిర్‌పోర్టులో కొత్త టెర్మినల్ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

## ఇక నా భవిష్యత్తు వ్యవసాయం



- విజయసాయి సంచలన ట్వీట్
- పాలిటిక్స్ నుంచి వైదొలగుతున్నట్టు ప్రకటన
- తాను ఏ పార్టీలోకి వెళ్లబోవడంలేదని స్పష్టీకరణ

వైసీపీ సీనియర్ నేత, జగన్ కు అత్యంత సన్నిహితుడిగా పేరుపొందిన విజయసాయిరెడ్డి తన ట్వీట్ తో హాట్ టాపిక్ గా మారారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని ఆయన చేసిన ప్రకటన ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక...

# వచ్చే బడ్జెట్‌లో ఏపీకి

## అధిక నిధులు కేటాయించాలి : చంద్రబాబు

అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్‌తో ఢిల్లీలో భేటీ అయ్యారు. నాలుగురోజుల దావోస్ పర్యటనను ముగించుకుని అర్ధరాత్రి ఢిల్లీకి చేరుకున్న ఏపీ సీఎం రాత్రి ఢిల్లీలోనే అధికారిక నివాసంలో బస చేశారు. శుక్రవారం కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమై రానున్న బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు నిధుల కెటాయింపులో ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అనంతరం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో సమావేశమయ్యారు.

### ఆడపిల్లల భద్రత, శ్రేయస్సు మా లక్ష్యం



ఏపీలో ఆడపిల్లల భద్రత, శ్రేయస్సు ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని ఆడపిల్లలందరికీ ట్విటర్‌లో శుభాకాంక్షలు తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా ఆడపిల్లలు రేపటి మూలస్తంభాలుగా ప్రకాశించేలా చేస్తామని అన్నారు. ఆడబిడ్డలకు సమాన అవకాశాలు కల్పిస్తూ మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నామని వెల్లడించారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని బాలికలకు శుభాకాంక్షలు తెలిపారు.

## అమరావతి నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తి చేస్తాం: మంత్రి నారాయణ



- ఇప్పటి వరకు 40 పనులకు టెండర్లు పిలిచామన్న నారాయణ
- ప్రపంచ టాప్ 5 నగరాల్లో అమరావతి ఒకటిగా ఉండాలనేదే లక్ష్యమని వ్యాఖ్య
- 250 మీటర్ల ఎత్తుతో అసెంబ్లీని నిర్మిస్తామన్న మంత్రి

అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజధాని అమరాతి నిర్మాణం పునఃప్రారంభమయింది. రాజధాని నిర్మాణం పనులను పరుగులు పెట్టించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తాజాగా మంత్రి నారాయణ మాట్లాడుతూ... మూడేళ్లలో అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. న్యాయపరమైన ఇబ్బందుల కారణంగా పనుల ప్రారంభం ఆలస్యమయిందని తెలిపారు.

## గ్రీన్ ఎనర్జీతో ఏపీలో భారీగా పెట్టుబడులు



- ప్రతీ ఇంట్లో ఒక వ్యక్తి ఉద్యోగస్తుడై ఉండాలని నాడు చంద్రబాబు నాయుడు సంకల్పించారని
- రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు, ఉద్యోగాలతో పాటు పొల్యూషన్ ఫ్రీ స్టేట్‌గా ఏపీ మారుతుందని
- అధికారంలో భాగస్వామ్యం ఉంది కనుక ప్రజల సమస్యలు తీర్చడంలో ముందున్నామని

విజయవాడ: రాబోయే ఐదేళ్ల కాలంలో ఏపీ మొత్తం క్లీన్ ఎనర్జీనే ప్రముఖ పాత్ర పోషిస్తున్నట్లు మిగతా..2లో

## రాజకీయాలకు గుడ్ బై..

## విజయసాయి రెడ్డి సంచలన నిర్ణయం..




- రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.
- ఏపీ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తోంది.
- సడెన్‌గా రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించడం అందరినీ ఆశ్చర్యానికి గురి
- వైఎస్ జగన్ ముఖ్య అనుచరుడు, వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి సంచలన నిర్ణయం

అమరావతి, జనవరి 24: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలనం చోటు చేసుకుంది.

## పీఎంఏవై కింద తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి..

## కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ వినతి

- రాష్ట్రానికి 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.
- ఎస్టీపీల నిర్మాణానికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి
- మురుగు నీటి నెట్‌వర్క్ నిర్మాణానికి రూ.17,212 కోట్లతో




హైదరాబాద్ : ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 కింద తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశ పట్టణ జనాభాలో ఎనిమిది శాతం ప్రజలు తెలంగాణలో ఉన్నారని సీఎం తెలిపారు. పీఏంఏవై (యూ)తోపాటు పట్టణాభివృద్ధి, విద్యుత్ శాఖల పనితీరుపై కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. పీఎంఏవై 2.0లో చేరిన తొలి రాష్ట్రమైన తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళికతో సన్నద్ధంగా ఉన్నందున రాష్ట్రానికి 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశంలోని మహా నగరాలైన ఢిల్లీ, చెన్నై, బెంగళూరుతో పోల్చితే హైదరాబాద్‌లో మెట్రో కనెక్టవిటీ తక్కువగా ఉందని, ఈ నేపథ్యంలో మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించామని మనోహర్‌లాల్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కారిడార్ -4: నాగోల్-శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), కారిడార్-5: రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్

## ఒప్పందాలు పేపర్లకే పరిమితం కాకూడదన్న కిషన్ రెడ్డి



- క్షేత్ర స్థాయిలో పనులు ప్రారంభం కావాలని వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలను వేధిస్తోందని విమర్శ

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. తెలంగాణ కంపెనీలనే దావోస్ కు తీసుకెళ్లి అక్కడ ఎంవోయూలు చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ విధానం తనకు ఏమీ అర్థం కాలేదని అన్నారు. విదేశాలు, ఇతర రాష్ట్రాల నుంచి పెట్టుబడులు రావాలని చెప్పారు. మిగతా..2లో

## కేంద్రమంత్రి బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు



- అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేయాలని
- డంపింగ్ యార్డు సమస్య నుంచి కరీంనగర్ ప్రజలకు విముక్తి కల్పిస్తామని
- తెలంగాణకు రావాల్సిన వాటా కంటే ఎక్కువ ఇండ్లను మంజూరు చేస్తాం.
- కరీంనగర్‌లో డంప్ యార్డ్‌తో ప్రజలు అల్లాడిపోతున్నారని..

కరీంనగర్, జనవరి 24: కేంద్రమంత్రి బండిసంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో తనకు ఎలాంటి విభేధాలు లేవని అన్నారు. గంగుల కమలాకర్‌తోనే కొద్దిగా గ్యాప్ ఉందని త్వరలో అదికూడా సెట్ అయిపోతుందన్నారు. శుక్రవారం నాడు కరీంనగర్‌లో కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్‌తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన సభలో కేంద్రమంత్రి మాట్లాడుతూ.. కరీంనగర్‌ను అభివృద్ధి చేయడమే తనకు తెలుసన్నారు. జిల్లా అభివృద్ధి కోసం రాజకీయాలలకు అతీతంగా కలిసి పనిచేయాలని కోరుతున్నామన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం కంకణం కట్టుకున్నానన్నారు. కరీంనగర్‌లో నాలుగు వేల ఇండ్లకు నిరంతరాయంగా 24 గంటల పాటు నీళ్లు సరఫరాల అవుతాయన్నారు. పేదరికం నుంచి హర్యానా సీఎంగా, కేంద్రమంత్రిగా ఎదిగిన మనోహర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగడం మిగతా..2లో

## దావోస్ దారి ఖర్చులు వృధా చేసిన సీఎం రేవంత్

- దావోస్ టూర్‌కు సీఎం రేవంత్ రెడ్డి దారి ఖర్చులు వృధా చేశారని మండిపడ్డారు.
- రేవంత్ రెడ్డి మౌనంగా ఉండడం వెనుక కారణం ఏమిటని
- సీఎం రేవంత్ రెడ్డి మాత్రం దావోస్, ఢిల్లీ యాత్రల్లో బిజీగా ఉన్నారని మిగతా..2లో



# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం..



### ట్రంప్ ఆదేశాలతో 500 మందికిపైగా అరెస్ట్

అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పాలనలో దూకుడు పెంచారు. ముఖ్యంగా అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. అమెరికా వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమ వలసదారులను అరెస్ట్ చేయిస్తున్నారు. తాజాగా దేశంలోకి అక్రమంగా ప్రవేశించడంతోపాటు దొంగతనాలు, ఇతర నేరాలకు పాల్పడిన సుమారు 500 మందికిపైగా వలసదారులను అక్కడి అధికారులు అరెస్ట్ చేశారు. వందలమందిని దేశం నుంచి పంపించేశారు వలసదారుల అరెస్ట్‌పై శ్వేతసౌధం మీడియా కార్యదర్శి కరోలిన్ లీవిట్ స్పందించారు. అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలతో అధికారులు ఇప్పటి వరకూ 538 మంది మిగతా..2లో

# తిరుమల వెళ్లే వారికి అలర్ట్..

ఈ సందర్భంగా టీటీడీ ఈవో శ్యామలరావు మీడియాతో మాట్లాడుతూ... రథసప్తమి వేడుకలకు జిల్లా అధికార యంత్రాంగం, పోలీసులతో పాటు టీటీడీలో అన్ని విభాగాలతో కలిసి ఏర్పాట్లు చేస్తున్నామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. రథసప్తమి నాడు వాహన సేవలను తిలకించేందుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఏడు వాహనాలపై స్వామి వారు భక్తులకు దర్శనం ఇస్తారని అన్నారు. పుష్కరిణిలో స్వామివారికి చక్రస్నాన మహోత్సవం నిర్వహిస్తారన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రథసప్తమి రోజున వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేశామని చెప్పారు. ఫిబ్రవరి 3,4,5వ తేదీల్లో సర్వదర్శనం టోకెన్ల జారీని రద్దు చేసినట్లు ప్రకటించారు. రథసప్తమి నాడు అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దు చేసినట్లు టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. రథ సప్తమి వేడుకలు ఉదయం 5: 30 గంటలకు సూర్యప్రభ వాహన సేవతో మొదలై..రాత్రి 9గంటలకు చంద్రప్రభ వాహన సేవతో ముగుస్తాయని చెప్పారు. మాడ వీధుల్లోని గ్యాలరీల్లో వేచి ఉండే భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు పంపిణీ చేస్తామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. రథసప్తమికి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. గతంలో కంటే ఈ ఏడాది అదనపు బందోబస్త్‌తో భద్రతను ఏర్పాటు చేస్తామన్నారు. వాహన సేవలు చూడటానికి గ్యాలరీల్లోకి భక్తులకు అనుమతి ఉంటుందన్నారు. క్రౌడ్ మేనేజ్‌మెంట్, ట్రాఫిక్ నియంత్రణపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నామని టీటీడీ ఈవో శ్యామలరావు చెప్పారు. వాహన సేవలను చూడటానికి వచ్చే భక్తులకు ఏ ఇబ్బంది లేకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్పీ హర్షవర్ధన్ రాజు పేర్కొన్నారు.

# రాజమండ్రి ఎయిర్‌పోర్టులో ప్రమాదం

దీనికి సంబంధించి కొంత మంది కార్మికులు స్టీల్ స్ట్రెక్చర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో ఒక స్టీల్ స్ట్రక్చర్ కిందకు కూలిపోయింది. దీనిపై ఎయిర్‌పోర్టు డైరెక్టర్ జ్ఞానేశ్వరరావు ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ఎయిర్‌పోర్టు నూతన టెర్మినల్ భవనానికి సంబంధించిన స్టీల్ స్ట్రక్చర్ కొంతభాగం నేలకొరిగిందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తికి స్వల్ప గాయాలు అయ్యాయని.. ఇది పెద్ద ప్రమాదమేమీ కాదని ఎయిర్‌పోర్టు డైరెక్టర్ వెల్లడించారు.

# తిరుమల వెళ్లే వారికి అలర్ట్..

కేంద్రమంత్రి ఆరా..

రాజమండ్రి విమానాశ్రయంలో టెర్మినల్ కూలిన ఘటనపై పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఆరా తీశారు. కేంద్రం తరపున రామ్మోహన్ నాయుడు దావోస్ పర్యటనలో ఉన్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే అక్కడి నుంచే అధికారులతో మాట్లాడారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ, పౌర విమానయాన అధికారులతో మాట్లాడిన కేంద్ర మంత్రి.. ఈ ఘటనపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కాగా.. రూ.200 కోట్ల వ్యయంతో గత డిసెంబర్ నుంచి ఎయిర్‌పోర్టులో నూతన టెర్మినల్ భవన నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ఈ ఏడాది ఆగస్టు నాటికి నూతన టెర్మినల్ భవనాలను పూర్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఈరోజు నూతన టెర్మినల్ భవనం నిర్మాణం వద్ద కార్మికులు పనిచేస్తున్న సమయంలో స్టీల్ స్ట్రక్చర్‌కు సంబంధించి ఒక భాగం కిందపడిపోయింది. ఈ ఘటనలో గాయపడిన కార్మికుడిని రాజమండ్రిలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు కూడా ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. స్ట్రక్చర్ కూలిపోడానికి కారణాలపై, గాయాలపాలైన వారి పరిస్థితి ఏంటి అనేదానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అమరావతి నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తి చేస్తాం: మంత్రి నారాయణ

మంత్రి నారాయణ ఈరోజు రాజధాని ప్రాంతంలో పర్యటించారు. నేలపాడు సమీపంలోని అడ్మినిస్ట్రేటివ్ టవర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి వరకు 40 పనులకు టెండర్లను పిలిచామని నారాయణ తెలిపారు. అమరావతిని ప్రపంచ టాప్ 5 నగరాల్లో ఒకటిగా చేయాలనే లక్ష్యంతో ఐకానిక్ భవనాల నిర్మాణానికి నార్మన్ ఫోస్టర్ చేత డిజైన్ చేయించామని వెల్లడించారు. 2019కి ముందే టీడీపీ హయాంలో జడ్జ్ లు, అధికారులు, ఉద్యోగుల కోసం మొత్తం 4,053 ఫ్లాట్ లతో అపార్ట్ మెంట్ల పనులు ప్రారంభించామని తెలిపారు. అసెంబ్లీని 250 మీటర్ల ఎత్తుతో నిర్మిస్తామని... సమావేశాలు లేని రోజుల్లో దాన్ని టూరిజం స్పాట్ గా మార్చేలా డిజైన్లు రూపొందించామని చెప్పారు. తాగునీటి పైపులు, విద్యుత్ లైన్లు, డ్రైనేజీలు అండర్ గ్రౌండ్ లో ఉండేలా చేస్తున్నామని

# అత్యల్పంగా రూ.1.50 లక్షలు పలికిన ధర

అత్యల్పంగా రూ.1.50 లక్షలు పలికింది. ఇక్కడి 24 ఖాళీ స్థలాలకు గాను 23 స్థలాలకు వేలంపాట ప్రక్రియ పూర్తయిందని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, కేపీహెచ్‌బీ పరిధిలోని ఖాళీ ప్లాట్ల వేలంపాట వ్యవహారంపై హైకోర్టులో శుక్రవారం నాడు విచారణ జరిగింది. కేపీహెచ్‌బీ ఫేజ్ 15 కాలనీ వాసులు దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ టి.వినోద్ కుమార్ విచారణ జరిపారు. ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. 54.29 ఎకరాల స్థలంలో లేఔట్ ఉందని, అందులో 10 శాతం గ్రీనరీ కోసం వదిలేయాలని, కానీ గ్రీనరీ కోసం కేటాయించిన స్థలాన్ని కూడా ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్నారా? అని కోర్టు ప్రశ్నించింది. అయితే 10 శాతం స్థలాన్ని ఇప్పటికే జీహెచ్ఎంసీకి అప్పగించినట్లు ఏజీ కోర్టుకు తెలిపారు. లేఔట్‌లో గ్రీనరీ కోసం కేటాయించిన 10 శాతం భూమి వివరాలను ఇవ్వాలని ఏజీని కోర్టు ఆదేశించింది. తుది కేటాయింపులు చేయకూడదనే షరతుతో వేలంపాటను కొనసాగించవచ్చని తెలిపింది. తదుపరి విచారణను వచ్చే గురువారానికి వాయిదా వేసింది.

# కేంద్రమంత్రి బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు

ఎంతో గర్వకారణమన్నారు. కరీంనగర్‌లో డంప్ యార్డ్‌తో ప్రజలు అల్లాడిపోతున్నారని.. డంపింగ్ యార్డు సమస్య నుంచి కరీంనగర్ ప్రజలకు విముక్తి కల్పిస్తామన్నారు. స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లిస్తే కొట్లాడి సాధించినట్లు తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రసాదం స్కీంలో చేరుస్తున్నామని తెలిపారు. అలాగే కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను రామాయణ్ సర్క్యూట్‌లో చేరుస్తామన్నారు. సిరిసిల్ల, వంగర ప్రాంతాల్లో నవోదయ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో ఈఎస్ఐ ఆస్పత్రిని కూడా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం 10 ఏళ్లలో తెలంగాణకు 12 లక్షల కోట్లు ఖర్చు చేసిందని, రోడ్ల కోసమే లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని, రాష్ట్రంలోని 32 జిల్లాల్లో జాతీయ రహదారులను అభివృద్ధి చేశామని బండి సంజయ్ వెల్లడించారు.

సంచలన విషయాలు బయటపెట్టిన ఎల్ అండ్ టీ..

తెలంగాణకే ఎక్కువ ఇండ్లు: కేంద్రమంత్రి

"ఈ ఏడాది దేశవ్యాప్తంగా కోటి ఇండ్లను నిర్మించబోతున్నాం. తెలంగాణకు రావాల్సిన వాటా కంటే ఎక్కువ ఇండ్లను మంజూరు చేస్తాం. కరీంనగర్ డంప్ యార్డ్‌ను ఎత్తేస్తాం. అందుకు అవసరమైన నిధులన్నీ కేంద్రమే మంజూరు చేస్తుంది. విద్యుత్ విషయంలోనూ తెలంగాణకు సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నా" అని కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ స్పష్టం చేశారు. కాగా.. జిల్లాలో పలు అభివృద్ధి పనులకు కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ ఈరోజు శంకుస్థాపనలు, ప్రారంభాలు చేశారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో కరీంనగర్‌కు చేరుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్ స్వాగతం పలికారు. అనంతరం హౌజింగ్ బోర్డు కాలనీలో జరిగే బహిరంగ సభలో కేంద్రమంత్రి పాల్గొని ప్రసంగించారు.

# ఒప్పందాలు పేపర్లకే పరిమితం కాకూడదన్న కిషన్ రెడ్డి

దావోస్ లో చేసుకున్న ఒప్పందాలు కేవలం పేపర్లకే పరిమితం కాకూడదని... క్షేత్ర స్థాయిలో పనులు ప్రారంభం కావాలని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొందరు వ్యాపారవేత్తలపై పక్షపాతం చూపిందని... ఈ ప్రభుత్వం అందరినీ వేధిస్తోందని కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వేధించని పారిశ్రామికవేత్త ఒక్కరు కూడా లేరని అన్నారు. మరోవైపు, దావోస్ పర్యటనను ముగించుకున్న సీఎం రేవంత్ రెడ్డి ఈ ఉదయం హైదరాబాద్ కు చేరుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల్లో మేఘా కంపెనీ ఒప్పందం కూడా ఉండటం విమర్శలకు దారితీసింది.

# ఇక నా భవిష్యత్తు వ్యవసాయం

విజయసాయిరెడ్డి పార్టీ కోసం గళం విప్పిన సందర్భాలు అతి తక్కువ అని చెప్పాలి. విజయసాయి జగన్ కు దూరం జరుగుతున్నారని కొన్ని నెలలుగా ప్రచారం జరుగుతోంది. అది ఇవాళ నిజం అయింది. కాగా, రాజకీయాల నుంచి తప్పుకుంటున్న ప్రకటించిన విజయసాయి... తాను ఏ పార్టీలో చేరడం లేదని స్పష్టం చేశారు. ఇక తాను వ్యవసాయం చేసుకుంటూ బతుకుతానని వెల్లడించారు. "ఇక నా భవిష్యత్తు వ్యవసాయం. సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఆదరించిన నా రాష్ట్ర ప్రజలకు, మిత్రులకు, సహచరులకు, పార్టీ కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను" అని విజయసాయిరెడ్డి తన ప్రకటనలో పేర్కొన్నారు.

# పీఎంఏవై కింద తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి.. కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ వినతి



(11.6 కి.మీ.), కారిడార్-6: ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), కారిడార్-7: మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), కారిడార్-8: ఎల్ బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ), కారిడార్- 9: రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం-ఫోర్త్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) (40 కి.మీ.) ఉన్నాయని వివరించారు. మొదటి అయిదు కారిడార్ల (76.4 కిమీ) కోసం డీపీఆర్లు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి ఖట్టర్ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తెచ్చారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 కోట్లు వ్యయమవుతుందన్నారు. డీపీఆర్లు ఆమోదించడంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యం (జేవీ) కింద చేపట్టి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీలో మురుగు చేరకుండా నదికి ఇరువైపులా 55 కి.మీ. (మొత్తంగా 110 కి.మీ.) కాలువలు, బాక్స్ డ్రెయిన్లు, ఎస్టీపీల నిర్మాణానికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంతోపాటు సమీపంలోని 27 పట్టణ పాలక సంస్థల పరిధిలో మురుగు...

# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం..

# ట్రంప్ ఆదేశాలతో 500 మందికిపైగా అరెస్ట్

మొదటి పేజి తరువాయి




అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. అరెస్టైన వారంతా ఉగ్రవాదం, మాదకద్రవ్యాల రవాణా, లైంగిన నేరాలు వంటి కేసుల్లో నిందితులుగా ఉన్నవారేనని తెలిపారు. అంతేకాకుండా సైనిక విమానాల్ని ఉపయోగించి వందలాదిమందిని బహిష్కరించినట్లు తెలిపారు. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ విజయవంతంగా కొనసాగుతోందని వెల్లడించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని అధ్యక్షుడు ట్రంప్ నెరవేరుస్తున్నట్లు కరోలిన్ వివరించారు. కాగా, అక్రమ వలసలదారుల బహిష్కరణకు సంబంధించి తీసుకొచ్చిన కీలక బిల్లుకు యూఎస్ కాంగ్రెస్ ఇటీవలే ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. దొంగతనాలు, తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిని అదుపులోకి తీసుకునేలా ఈ బిల్లును రూపొందించారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత కాంగ్రెస్ ఆమోదించిన అత్యంత ముఖ్యమైన ఇమ్మిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బిల్లు ఇదే అని అక్కడి అధికారులు పేర్కొంటున్నారు. దేశంలో వేల సంఖ్యలో ఉగ్రవాదులు ఉన్నారని, వేల వేల సంఖ్యలో హంతకులు కూడా ఉన్నారని, వారందర్నీ అణిచివేయనున్నట్లు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికాలో ప్రస్తుతం 11 వేల మంది హంతకులు జీవిస్తున్నట్లు చెప్పారు. దాంట్లో 48 శాతం మంది.. ఒకరి కన్నా ఎక్కువ మందిని హతమార్చినట్లు ఆయన పేర్కొన్నారు. విదేశాల్లో జైళ్లలో ఉన్న వారు అమెరికాకు వచ్చేస్తున్నట్లు తెలిపారు. వెనిజులాలో క్రైం రేటు 78 శాతం తగ్గినట్లు ట్రంప్ చెప్పారు. విదేశాల్లోని వీధి గ్యాంగ్‌లు ఇప్పుడు అమెరికాకు వచ్చేశాయని, ఆ ముఠాల ఆగడాలను కొలరాడో, లాస్ ఏంజిల్స్‌లో చూస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. పీవ్ రీసెర్చ్ సెంటర్ ప్రకారం.. అమెరికాలో 40 లక్షల మంది మెక్సికన్లు అక్రమంగా జీవిస్తున్నారు. 2022లో సరిహద్దు ద్వారా సుమారు లక్షన్నర మంది మెక్సికన్లు అమెరికాలోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. అమెరికాకు వలస వెళ్తున్న వారిలో భారత్, చైనా, వెనిజులా, క్యూబా, బ్రెజిల్, కెనడా దేశస్థులు ఉన్నారు.

# రాజకీయాలకు గుడ్ బై..

# విజయసాయి రెడ్డి సంచలన నిర్ణయం..

మొదటి పేజి తరువాయి




వైఎస్ జగన్ ముఖ్య అనుచరుడు, వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన విజయసాయి రెడ్డి.. ఇదే తన చివరి ట్వీట్ అని పేర్కొన్నారు. విజయసాయి రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం.. ఏపీ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తోంది. వైసీపీలో టాప్ లీడర్‌గా ఉన్న విజయసాయి.. సడెన్‌గా రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇంతకీ విజయసాయి రెడ్డి ఏం ట్వీట్ చేశారో ఓసారి చూద్దాం..

### విజయసాయి రెడ్డి పోస్ట్ ఇదే..

'రాజకీయాల నుంచి తప్పుకుంటున్నాను. రాజ్యసభ సభ్యత్వానికి జనవరి 25వ తేదీన రాజీనామా చేస్తున్నాను. ఏ రాజకీయపార్టీలోనూ చేరడంలేదు. వేరే పదవులో, ప్రయోజనాలో లేక డబ్బులో ఆశించి రాజీనామా చేరడం లేదు. ఈ నిర్ణయం పూర్తిగా నా వ్యక్తిగతం. ఎలాంటి ఒత్తిళ్లు లేవు. ఎవరూ ప్రభావితం చెయ్యలేదు. నాలుగు దశాబ్దాలుగా, మూడు తరాలుగా నన్ను నమ్మి ఆదరించిన వైఎస్ కుటుంబానికి రుణపడి ఉన్నాను. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చిన జగన్‌కు, నన్ను ఇంతటి ఉన్నతస్థాయికి తీసుకెళ్ళిన భారతమ్మకు సదా కృతజ్ఞుడిని. వైఎస్ జగన్‌కు అంతా మంచి జరగాలని కోరుకుంటున్నాను. పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, రాజ్యసభలో ఫ్లోర్ లీడర్‌గా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్టీ, రాష్ట్ర ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా కృషి చేశాను. కేంద్రానికి రాష్ట్రానికి మధ్య వారధిలా పనిచేశాను. దాదాపు తొమ్మిది సంవత్సరాలు ప్రోత్సహించి కొండంత బలాన్ని, మనోధైర్యాన్నిచ్చి తెలుగు రాష్ట్రాల్లో నాకు గుర్తింపునిచ్చిన ప్రధాని మోడీకి, హోం మంత్రి అమిత్ షాకి ప్రత్యేక ధన్యవాదాలు. టీడీపీతో రాజకీయంగా విభేదించాను. చంద్రబాబు కుటుంబంతో వ్యక్తిగతంగా విభేదాలు లేవు. పవన్ కళ్యాణ్‌తో చిరకాల స్నేహం ఉంది. నా భవిష్యత్తు వ్యవసాయం. సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఆదరించిన నా రాష్ట్ర ప్రజలకి, మిత్రులకి, సహచరులకి, పార్టీ కార్యకర్తలకి ప్రతి ఒక్కరికీ పేరు పేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ చేసుకుంటున్నాను.' అని విజయసాయి రెడ్డి పోస్ట్ చేశారు.

# గ్రీన్ ఎనర్జీతో ఏపీలో భారీగా పెట్టుబడులు

మొదటి పేజి తరువాయి



విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. విజయవాడ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఐటీ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన రీసెర్చ్ కాంక్లేవ్ -2025లో ముఖ్య అతిథిగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మీడియాతో మాట్లాడుతూ... ప్రతీ ఇంట్లో ఒక వ్యక్తి ఉద్యోగస్థుడై ఉండాలని నాడు చంద్రబాబు నాయుడు సంకల్పించారని అన్నారు. సీఎం చంద్రబాబు అభివృద్ధి చేసిన ఐటీ రంగంతో తెలుగు వారు ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. గ్రీన్ ఎనర్జీతో రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు, ఉద్యోగాలతో పాటు పొల్యూషన్ ఫ్రీ స్టేట్‌గా ఏపీ మారుతుందని తెలిపారు. విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా మారి ఇతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు.

### రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు తగ్గుతున్నాయి: మంత్రి సత్యకుమార్ యాదవ్

విజయవాడ: రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు తగ్గుతున్నాయని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వారధి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ పాల్గొని మాట్లాడారు. అన్ని స్థాయిల్లో వ్యవస్థలో పద్ధతి ప్రకారం అన్ని పదవుల నిర్ణయం జరుగుతుందని చెప్పారు. అధికారంలో భాగస్వామ్యం ఉంది కనుక ప్రజల సమస్యలు తీర్చడంలో ముందున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. సూర్యఘర్ ద్వారా ప్రతీ ఇంటికి ఆదాయ వనరుగా మార్చే పనులు చేస్తున్నామని తెలిపారు. 2030 నాటికి 500 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. మోడ్‌లో మెడికల్ కాలేజీలు తేవాల్సిన పరిస్థితికి గత వైసీపీ ప్రభుత్వమే కారణమన్నారు. నిధులు సరిగా ఇవ్వకుండా కాలేజీల నిర్మాణం జరగకపోవడానికి గత ప్రభుత్వం కారణమని ఆరోపించారు. సిద్ధార్థ మెడికల్ కాలేజీలో విద్యార్థినులకు హాస్టల్ లేదన్నారు. 4 మోడల్‌లో మెడికల్ కాలేజీలు వచ్చిన దానికి తగిన ఫ్రీ సీట్లు ఉంటాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

# దావోస్ దారి ఖర్చులు వృధా చేసిన సీఎం రేవంత్

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్, జనవరి 24: మెగా కృష్ణారెడ్డి కంపెనీతో ఒప్పందానికి దావోస్ వెళ్ళాలా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు చురకలంటించారు. జూబ్లీహిల్స్‌లో రోడ్డుకు అటు వైపు సీఎం రేవంత్ రెడ్డి ఉంటారని.. ఇటు వైపు మెగా కృష్ణారెడ్డి ఉంటారని వివరించారు. దావోస్ టూర్‌కు సీఎం రేవంత్ రెడ్డి దారి ఖర్చులు వృధా చేశారని మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే హరీష్ రావు విలేకర్లతో మాట్లాడుతూ.. గోదావరి జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే.. రేవంత్ సర్కార్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ నిప్పులు చెరిగారు. ఏపీని ఆపడం చేతకాకుంటే.. అఖిల పక్షాన్ని తీసుకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు సూచించారు. ఈ వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి.. గురుదక్షిణ చెల్లించుకొంటున్నట్లు అనుమానం కలుగుతోందని హరీష్ రావు అభిప్రాయపడ్డారు. బనకచర్ల ద్వారా 200 టీఎంసీలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించుకు పోతుంటే.. రేవంత్ రెడ్డి మౌనంగా ఉండడం వెనుక కారణం ఏమిటని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రాజెక్ట్ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కేంద్రానికి ఏపీ సీఎం చంద్రబాబు ఉత్తరాలు రాస్తున్నారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు.. గోదావరి జలాలు తరలించుకుపోతుంటే.. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం దావోస్, ఢిల్లీ యాత్రల్లో బిజీగా ఉన్నారని ఎద్దేవా చేశారు. గోదావరి నీటిని ఆంధ్రప్రదేశ్, తుంగభద్ర నీళ్ళను కర్ణాటక తరలించుకుపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

### మరికొన్ని గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు.. రైతు భరోసా పథకానికి కావాల్సింది ఇవే..

అపెక్స్ కౌన్సిల్ అనుమతి లేకుండా నీటిని తరలించుకు పోతుంటే సీఎం రేవంత్ రెడ్డితోపాటు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎందుకు స్పందించరంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. నీటిపారదల శాఖ మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫెయిల్ అయ్యారని విమర్శించారు. ఉత్తమ్‌కు చేతనైతే.. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని మాజీ మంత్రి హరీష్ రావు సూచించారు.

### రైలు ప్రమాద బాధితులు.. నష్ట పరిహారం ఎలా క్లెయిమ్ చేసుకోవాలంటే..?

200 టీఎంసీల గోదావరి నీటిని పెన్నా బేసిన్‌కు తీసుకు వెళ్లడానికి ఆంధ్రప్రదేశ్ యుద్ధ ప్రాతిపదికన ప్రణాళికలు రచిస్తోందని ఆరోపించారు. హక్కుగా రావాల్సిన నీటిని సైతం 13 నెలలుగా తెలంగాణ ప్రభుత్వం సాధించ లేకపోయిందంటూ ఎద్దేవా చేశారు. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు నుంచి రూ. 40 వేల కోట్లు ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పిస్తామని నిర్మలా సీతారామన్ హామీ ఇచ్చారని ఈ సందర్భంగా హరీష్ రావు గుర్తు చేశారు. తుంగభద్ర నుంచి నీళ్ళు రాకుండా కర్ణాటక అడ్డుకుంటోన్న సీఎం రేవంత్ రెడ్డి మాత్రం స్పందించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రయోజనాలు గండి కొట్టిన ఆదిత్యానాథ్ దాస్‌ను రాష్ట్ర ఇరిగేషన్ శాఖ సలహాదారుగా పెట్టుకోవడం దారుణమైన విషయమని హరీష్ రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణకు అన్యాయం చేసినందుకు గతంలో ఇదే ఆదిత్యానాథ్ దాస్‌కు మూడు నెలల జైలు శిక్ష పడిందని మాజీ మంత్రి హరీష్ రావు గుర్తు చేశారు.

## నారాయణ కళాశాలపై
# చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
### ఫీజులు వసూలు చేసే విధానం మారాలి
### బండారు కుల్లాయప్ప ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి



గార్లదిన్నె **(కదిలించే వార్త) జనవరి 24:** గార్లదిన్నె మండల కేంద్రంలో విలేకరులు సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు కుల్లాయప్ప మాట్లడుతూ నిన్నటి రోజు సోమలదొడ్డి నారాయణ కాలేజ్ నందు ఇంటర్ ఫస్టియర్ విద్యార్థి చరణ్ కాలేజ్ ఫీజుల చెల్లించలేక మనస్తాపం చెంది ,మూడు అంతస్తుల భవనం పై నుండి దూకి ఆత్మహత్య చేసుకోవడం చాలా దురదృష్టకరం, ఈ ఆత్మహత్యకు నారాయణ కాలేజ్ యాజమాన్యం పూర్తిగా బాధ్యత వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం, కళాశాల ఫీజులు విద్యార్థులు తో కాకుండా వారి తల్లిదండ్రులతో మాట్లాడి ఫీజు కట్టించుకోవాలని ఈ సందర్భంగా కాలేజీ యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నాం, విద్యార్థి ఆత్మహత్య సంఘటనలు జరుగుతున్న ప్రభుత్వాల్లో ఎలాంటి మార్పులు రాలేదు, నేటి యువత రేపటి భారతదేశానికి ఆయుధ కారాగారం లాంటిది అలాంటి యువత ఆత్మహత్యలకు కారకులైన యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఇన్ని ఆత్మహత్యలు జరుగుతున్న ప్రభుత్వ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా కార్పొరేట్ కాలేజీలతో అక్రమ డబ్బులు తీసుకుని విద్యార్థుల పాలిట యమధర్మరాజుల తయారవుతున్నారని,ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ప్రైవేటు స్కూలు ,కాలేజీలపైన తనిఖీలు చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఆ విద్యార్థి కుటుంబానికి 50 లక్షలు ఎక్స్గ్రేషియా నారాయణ కాలేజ్ యాజమాన్యం ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం రాబోయే రోజుల్లో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వ అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, కుళ్లాయి స్వామి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం పథకాన్ని వెంటనే అమలు చేయాలి
### పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి



వేంపల్లె **(కదిలించే వార్త) జనవరి 24:** ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన తల్లికి వందనం పథకాన్ని వెంటనే అమలు చేయాలని పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్. తులసిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తల్లికి వందనం పథకం క్రింద ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ 15 వేలు ఇస్తామని టిడిపి కూటమి ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో 83 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. అందులో దాదాపు సగం మంది బాలికలు ఉన్నట్లు చెప్పారు ఇప్పటి వరకు పథకం అమలు కాలేదని తెలిపారు. బాలికల పట్ల సమాజం వివక్ష చూపడం దురదృష్టకరమని చెప్పారు. ప్రాచీన కాలం నుండి భారతీయ సమాజం లో బాలికలకు, స్త్రీలకు ప్రత్యేక గౌరవం, గుర్తింపు ఉండేవని చెప్పారు. ఆడపిల్లను లక్ష్మీదేవి గా భావించేవారని చెప్పారు. కాని ఇటీవలి కాలంలో ఆడపిల్ల భారం అనే భావన వచ్చిందని ఇది మంచి పరిణామం కాదన్నారు. ఈ మార్పు వల్ల ఆడ శిశువుల భ్రూణ హత్యలు, పౌష్టికాహార లోపం, అనారోగ్యం, అవిద్య, బాల్య వివాహాలు, అక్రమ రవాణా తదితర రుగ్మతలు అధికమైనట్లు చెప్పారు. పర్యవసానంగా స్త్రీ పురుష నిష్పత్తిలో అసమానతలు ఎక్కువ అయినట్లు చెప్పారు. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో ప్రతి 1000 మంది పురుషులకు 940 మంది మహిళలు ఉన్నట్లు చెప్పారు. 6 సంవత్సరాల లోపు వయస్సు వారిలో ప్రతి 1000 మంది బాలురకు 914 మంది బాలికలు ఉన్నట్లు చెప్పారు. ఈపర్యవసానంగా రాబోవు రోజుల్లో అనేక మంది యువకులకు పెళ్లి కాకపోయే ప్రమాదం పొంచి వుందన్నారు. ఈ ప్రమాదాన్ని పసికట్టి కాంగ్రెస్ ప్రభుత్వం 2013 మే 1న బంగారు తల్లి పథకాన్ని ప్రవేశ పెట్టిందని చెప్పారు. పేద కుటుంబాలలోని బాలికలకు పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణ, విద్యను ప్రోత్సహించడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులను ప్రోత్సహించడం, ఆడ శిశువుల భ్రూణ హత్యలను అరికట్టడం ఇలా బహుముఖ ప్రయోజనాలతో బంగారు తల్లి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. ఇటువంటి మంచి పథకాన్ని టిడిపి, వైకాపా ప్రభుత్వాలు రద్దు చేయడం శోచనీయం అన్నారు. ఈ పథకాన్ని కూటమి ప్రభుత్వం పునరుద్ధరించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఆడ, మగ ఇద్దరిని సమానంగా చూడాలి




వేంపల్లె **(కదిలించే వార్త) జనవరి 24:** సమాజం బాగు పడాలంటే ఆడ, మగ ఇద్దరిని సమానంగా చూడాలని డాక్టర్ స్వాతి సాయి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తాళ్ళపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య, ఆరోగ్యము, సమానత్వం ద్వారా సాధికారత సాధించవచ్చు అన్నారు. సృష్టికి మూలం స్త్రీ మొదటి సంతానం అన్నారు. ఆడ పిల్లలుఉ ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ ఆడపిల్లలు పుట్టిన దంపతులు మగ సంతానం కావాలని అలోచిస్తారని చెప్పారు. ఆడ పిల్లలకు వరకట్నం ఇవ్వవలసి రావడం, కొడుకు వల్ల వంశాభివృద్ధి జరుగుతుందని నమ్మకంతో కుటుంబ పెద్దల ఒత్తిడి వలన ఆడపిల్లలు వివక్షతకు గురి అవుతున్నట్లు చెప్పారు. కాని బాలికల మనుగడే దేశ ప్రగతి అన్నారు. కాబట్టి ఆడ పిల్లలను పుట్టనిద్దం, బ్రతక నిద్దం, చదవనిద్దం, ఎదగ నిద్ధం అనే నినాదంతో ముందుకు వెళ్లాలని చెప్పారు. భ్రూణ హత్యలు చేయించు కొన్నవారికి 1994 యాక్ట్ ప్రకారం (గర్భస్థ పిండం లింగ నిర్ధారణ పరీక్షలు) రూ 10 వేలు నుండి రూ లక్ష వరకు జరిమానా విధించడంతో పాటు 3 సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తారని చెప్పారు. అలాగే లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని ప్రోత్సాహించిన వారికి కూడా 3 సంవత్సరాలు జైలు శిక్ష, రూ 10 వేలు జరిమానా విధిస్తారని చెప్పారు. ఆడ పిల్లలను పెంచడమే భేటీ బచావో భేటీ పడావో అనే కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని చెప్పారు. అనంతరం ఎంఇఓ స్టాలిన్ విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హైల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఉన్నిసా, ఐసిడిఎస్ సూపర్ వైజర్ స్వర్ణలత, సిహెచ్ఓ పద్మజా, ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మి దేవి, భారతి పాల్గొన్నారు.

## రోడ్డు వేశారు స్పీడ్ బేకర్స్ మరిచారు
### స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయరా?







చిలమత్తూర్ **(కదిలించే వార్త) జనవరి 24:** శ్రీ సత్య సాయి జిల్లా చిలమత్తూర్ మండలం స్థానిక ప్రభుత్వ కార్యాలయలకు వెళ్ళు దారులకు నూతనంగా రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేశారు.అయినప్పటికీ ప్రమాదాలు సంభవించు స్థలంలో స్పీడ్ బ్రేకర్స్ వేయడం మరిచారు. ఏ సమయంలో ఎప్పుడు ఏ ప్రమాదం వస్తుందో అని స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు కనుక సంబంధిత అధికారులు వెంటనే తాసిల్దార్ కార్యాలయం మలుపు వద్ద స్పీట్ బ్రేకర్స్ ను వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు వేయాల్సిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు

## చిలమత్తూర్ తహసిల్దార్ వెంకటేశ్ కు భాద్యతలు



(చిలమత్తూర్) **(కదిలించే వార్త) జనవరి 24:** శ్రీ సత్య సాయి జిల్లా చిలమత్తూర్ మండలం తహసిల్దార్ గా హిందూపురం మండలం వెంకటేష్ అదనపు భాధ్యతలు చెప్పటారు.గతంలో చిలమత్తూర్ మండల ఇంచార్జ్ తహసిల్దార్ గా ఉన్న యునష్ బాబు ఈ నెల 16 న భద్యతలనుంచి తప్పుకున్నారు. దీనితో ఉన్నతాధికారులు హిందూపురం తహసిల్దార్ గా ఉన్న వెంకటేష్ కు భాద్యతలు అప్పగించారు.

## పలగలపల్లిలో శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ



చిలమత్తూర్ **(కదిలించే వార్త) జనవరి 24:** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం చిలమత్తుర్ మండలంలోని పాలగలపల్లిలో నూతనంగా నిర్మించిన రామాలయంలో శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమానికి వైసిపి నియోజకవర్గ ఇంచార్జ దీపిక, వెణురెడ్డి



హాజరయ్యారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించీ తీర్థ ప్రసాదాలు అందజేశారు అర్చకులు వారిని ఘనంగా పూలమాలలతో సన్మానపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పురుషోత్తం రెడ్డి,నూతన వైఎస్ఆర్ మండల కన్వీనర్ రామకృష్ణ రెడ్డి,పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమదానికి గురి అయిన బాబు రెడ్డిని ప్రరామర్శించిన గుండపల్లి వేణు రెడ్డి,వైసిపి మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి



చిలమత్తూర్ **(కదిలించే వార్త) జనవరి 24:** చిలమత్తూరు మండలంలో మరసలపల్లి పంచాయితీ పరిధిలోని కందుర్పర్తి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు బాబు రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో



గాయపడ్డారు.విషయం తెలుసుకున్న వైసిపి నాయకులు గుడ్డుంపల్లి వేణు రెడ్డి, నివాసాలకు వెళ్ళి వారిని పరామర్శించారు.ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ రామకృష్ణా రెడ్డి, సీనియర్ నాయకులు మరసలపల్లి అమర్నాథ్ రెడ్డి, అన్సర్, ప్రసాద్, లక్ష్మీపతి రెడ్డి, రంగా రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, కె.యన్.యస్.నవీన్,యుగంధర్ రెడ్డి, డ్రైవర్ నాగ, సూరి తదితరులు పాల్గొన్నారులి

## హిందూ స్మశానవాటికలో
# రూ.40 లక్షల వ్యయంతో అభిరుద్ది పనులు
### నగర మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు, నాయకులు



అనంతపురం, నగరపాలక సంస్థ, **(కదిలించే వార్త) జనవరి 24:** నగరంలోని నవోదయ కాలనీ స్మశానవాటికలలో రూ.40 లక్షల వ్యయంతో అభిరుద్ది పనులు చేప దుతున్నట్లు నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు.నగర పరిధిలోని నవోదయ కాలనీ స్మశాన వాటికలో నగర మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కొగటం విజయ భాస్కర్ రెడ్డి లతో కలసి పర్యటించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ అన్ని స్మశానవాటికలలో లైట్లు ఏర్పాటు తోపాటు ముళ్ల పొదల తొలగింపు పనులు చేపడుతున్నా మన్నారు.సమాధుల మధ్యలో కూడా శుభ్రత చేపట్టాలని ఆదేశించామన్నారు.నవోదయ కాలనీ స్మశానవాటికలోని మట్టి రోడ్ ల స్థానంలో సిమెంట్ రహదారులు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నగరంలో అన్ని మతాల స్మశానవాటికల అభివృద్ధికి దృష్టి సారించామన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని స్మశానవాటికలను శుభ్రం చేయిస్తున్నామన్నారు.మేయర్ వెంట కార్పొరేటర్లు సంపంగి రామాంజనేయులు, అబూ సలేహ సైఫుల్లా బేగ్,ఏఈ సాయినాథ్ బాబు,వైసీపీ నాయకులు కాకర్ల శీనాతోపాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ అంగన్వాడీ నగర అధ్యక్షురాలు గా పి. చైతల్య.



కడప **(కదిలించే వార్త) జనవరి 24:** వైస్సార్సీపీ అంగన్వాడీ నగర అధ్యక్షురాలు గా పి చైతల్య తన నియామకానికి సహకారం ఇచ్చిన కడప మేయర్ సురేష్ బాబు కి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా కి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి కి ఎంపి అవినాష్ రెడ్డి కి వైస్ అనిల్ రెడ్డి యూత్ పల్లెకొండు సంపత్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపి తనపై పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి అంగన్వాడీ సమస్య లపై ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి న్యాయం చేస్తూ మళ్ళీ జగనన్న ను ముఖ్యమంత్రి చేసుకోడానికి నా వంతు కృషి చేస్తానని చైతల్య తెలిపారు.

## కడప జిల్లా నూతన ఎస్పీని కలిసిన జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎస్ ఎండి తాహీర్..



కడప **(కదిలించే వార్త) జనవరి 24:** కడప జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఈజీ అశోక్ కుమార్ గారిని జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎండి తాహిర్ జన వికాస్ సేవా సమితి కన్వీనర్ శుక్రవారం కలసి పూల మొక్కను ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తాహిర్, మన్సూర్ లు మాట్లాడుతూ జన వికాస్ సేవా సమితి చేస్తున్న సేవలు గురించి ఎస్పీని వివరించారు. అశోక్ కుమార్ గారు డీఎస్పీగా ఉన్నప్పుడు జన వికాస్ సేవా సమితి చేస్తున్న సేవలలో పాల్గొనే వారన్నారు.మత సమరస్యానికి ప్రతిక మన కడప అని ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని వాహనాలు వేగంగా నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వారికి అరికట్టాలని శబ్ద కాలుష్యానికి నివారించాలని ఎస్పీ గారిని తెలియజేసామని వారు విలేకరులతో తెలియజేశారు. ఎస్పీ స్పందించి పూర్వంలో జన వికాస్ చేసిన సేవలలో నేను కూడా పాల్గొన్నానని వారు తెలియజేశారు. ముందుగా మీరు నాకు ముక్క ఇవ్వడం గొప్ప ఆలోచన అని, ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు తప్పకుండా జన వికాస్ నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొనేందుకు ప్రయత్నిస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో జన వికాస్ సేవాసమితి ప్రతినిధులు డాక్టర్ శ్రీనివాసులు, జావిద్, అమీన్, అబ్దుల్ వాజిద్, శివ పాల్గున్నారు.

## విద్యుత్ అదాలత్ చైర్పర్సన్ వి శ్రీనివాస్ఆంజనేయమూర్తి కి వినతి పత్రం
### మాజీ కార్పొరేటర్ చైతన్య..



కడప**(కదిలించే వార్త) జనవరి 24:** కడప నగరం 1వ డివిజన్ పరిధిలో వుండే ఎస్సీ కాలనీ ప్రాంతాలైన పాత కడప, మోడల్ కాలనీలో ఇండ్లకు గతంలో అనగా 2014 సంవత్సరం లో విద్యుత్ చార్జీలు 100 నుండి 200 లోపు వచ్చేవని ప్రత్యేక విద్యుత్ అదాలత్ చైర్ పర్సన్ వి శ్రీనివాస్ ఆంజనేయమూర్తికి ఒకటో డివిజన్ మాజీ కార్పొరేటర్ ఇసుకపల్లి చైతన్య వినతి పత్రం ఇచ్చారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 లో ప్రభుత్వం మారడంతో ఎస్సీ లకు 200 యూనిట్లకు కరెంటు ఫ్రీ అనడంతో ఎస్సీ లు కాబట్టి విద్యుత్ బిల్లులు కట్టే అవసరం లేకుండా పోయిందన్నారు. విద్యుత్ ఉచితం కారణంగా విద్యుత్ మీటర్ రీడింగ్ చూసుకొనుటకు ఏ ఒక్క అధికారి వచ్చేవారు కాదన్నారు.కానీ ఇటీవల అనగా దాదాపు ఒక నెల నుండి మా కాలనీలకు విద్యుత్ అధికారులు వచ్చి మీరు పాత బకాయిలతో కలిపి కట్టాలన్నారు. అలా కట్టని పక్షంలో మీ కరెంటు కటచేస్తామని పదే, పదే మా కాలనిలకు తిరుగుతూ మా కాలనీ వాసులని భయ భ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. మా కాలనీ వాసులు అందరూ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించే వారన్నారు. చాలి చాలని కూలి డబ్బులతో జీవనం సాగిస్తున్న మా కాలనీ వాసులపై ఈ విదంగా విద్యుత్ పాత బకాయిలు మొత్తం కలిపి వేలకు, వేలు కట్టమనడం ఎంతవరకు న్యాయమని తెలిపారు. ఒక వేళ పాత బకాయిలు కట్టవలసి వస్తే అధికారులతో ఒక కమిటీ వేసి బకాయిల ను దశల వారీగా కట్టే విదంగా చూడాలని స్థానిక ఎమ్మెల్యే మాధవి రెడ్డి ని, కడప జిల్లా టీడీపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసుల రెడ్డి ని పాత కడప మాజీ సర్పంచ్ క్రిష్ణా రెడ్డి గారితో వెళ్ళి కలువగా వారి సలహా మేరకు దీనిపై స్పందించిన అధికారి కచ్చితంగా మీ కాలనీ వాసుల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు..

## బిజెపి జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి కి ఘనసన్మానం




కడప **(కదిలించే వార్త) జనవరి 24:** కడపజిల్లా లో బీజేపీ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని బిజెపి సీనియర్ నాయకులు సింగారెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా కడప నగరం బిజెపి పార్టీ కార్యాలయంలో వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీజేపీ పార్టీని బలోపేతం చేసేందుకు 26 జిల్లాల్లో బిజెపిఅధ్య క్షులను నియమించడం జరిగింద న్నారు. అందులో భాగంగా కడప జిల్లా అధ్యక్షుడు గా వెంకటసుబ్బా రెడ్డి ని నియమించడం జరిగిందని, వారి ద్వారా జిల్లా అభివృద్ధి దిశగా పనిచేయస్తామని. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ బాధ్యతల స్వీకరణ



కడప **(కదిలించే వార్త) జనవరి 24:** కడపజిల్లా నూతన ఎస్పీగా ఈజి అశోక్ కుమార్ బాధ్యతల స్వీకరిం చారు.ఈసందర్భంగాసిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు మొదట వేద పండితులతో ప్రత్యేక ఆశీర్వచనం స్వీకరించారు. ఈసందర్భంగాఎస్పీ అశోక్ కుమార్ పలు కామెంట్స్ చేశారు. రూరల్ పోలీసింగ్ ను ప్రజలకు చేరువ చేస్తామన్నారు. మహిళలు, చిన్న పిల్లల విషయం లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామ న్నారు.సైబర్ క్రైమ్ అదుపుకు కఠిన చర్యలు తీసుకుంటామ న్నారు.తప్పు చేసిన వారికి, తప్పు చేయని వారికి మధ్య తేడా ఏమిటో చెప్పేలా పోలీసింగ్ ఉంటుందన్నా రు.తనపై నమ్మకంతో కడప జిల్లా ఎస్పీగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్య మంత్రికి, రాష్ట్ర డీజీపీకి కృతజ్ఞతలు తెలిపారు..

## జాతీయ బాలిక హక్కుల దినోత్సవం ...



కనేకల్ **(కదిలించే వార్త) జనవరి 24:** కనేకల్ మండలంలో కేజీబీవీ స్కూల్ లో జాతీయ బాలిక దినోత్సవం ప్రాముఖ్యత, బాలికల హక్కుల గురించి వారి విధుల గురించి మరియు న్యూట్రీషియన్ గురించి సిడిపిఓ మేడం అవగాహన కల్పించారు,ప్రతి బాలిక ఒక ధ్యేయంతో ఉండాలి అని అది చేరుకొనే వరకు కఠోర శ్రమ చేసి బాలిక శక్తి నిరూపించాలిసిన అవసరం ఉందని తెలిపారు, ఎస్ ఓ మంజుల మాట్లాడుతు ప్రభుత్వం అన్నీ సౌకర్యాలు కలిపిస్తుంది కనుక బాలికలు అందరూ ఉపయోగించుకొని బాగా చదువుకోవాలి అని తెలిపారు, సూపెర్వైసోర్ రమ మరియు శాంత మాట్లాడుతూ బాలికలు అన్నీ రంగాలలో రాణించాలి ధైర్యం గా ప్రతీ సమస్యని ఎదుర్కొనేలా తయారవ్వాలి అని తెలిపారు, కార్యక్రమం లో కేజీబీవీ టీచర్స్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ పాల్గొన్నారు

## నారాయణ కళాశాలను సీజ్ చేయాలి.
### నారాయణ యాజమాన్యంపై కేసు నమోదు చేయాలి.
### కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న ఆర్ ఐ ఓ ని సస్పెండ్ చేయాలని
### ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం.



అనంతపురం. **(కదిలించే వార్త) జనవరి 24:** స్థానిక నగరంలో నారాయణ కళాశాల లో జరిగినటువంటి దుర్ఘటనపై స్థానిక సోమలదొడ్డి నందు ఉన్నటువంటి నారాయణ కళాశాలలో నారాయణ కళాశాలను సీజ్ చేయాలని కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న ఆర్ ఐ ఓ నీ సస్పెండ్ చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులపై ఫీజుల భారం తో విద్యార్థులను చిత్రహింసలు పెడుతున్న నారాయణ యాజమాన్యంపై మరియు ఒక అధికారిగా కాకుండా ఇన్ ఫార్మర్ గా పని చేస్తున్నటువంటి ఆర్ఐవోని సస్పెండ్ చేయాలని లేని పక్షంలో ఎంతటి ఉద్యమానికైనా వెనకాడేది లేదని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సమాజ్ వాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బి.సి చక్రధర్ యాదవ్ ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ టిఎన్ఎస్ఎఫ్ నగర అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ సతీష్ నాయుడు బిసి విద్యార్థి విభాగం ఎర్రి స్వామి , శివుడు, సాయి తేజ చిదానంద హరి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ రాజకీయ నాయకులు
# ఊటూకూరు భగవాన్ రెడ్డి మృతి



చక్రాయపేట **(కదిలించే వార్త) జనవరి 24:** మండల కేంద్రము లోని ఊటుకూరు వాండ్ల పల్లె గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఊటూకురు భగవాన్ రెడ్డి గుండె పోటుతో కడప లోని తన నివాసం వద్ద మృతి చెందినట్లు ఆయన తమ్ముడు సింగిల్ విండో మాజీ ప్రసిడెంట్ సురేష్ రెడ్డి తెలిపారు.ఆయనకు ముగ్గురు కుమార్తె లు ఒక కుమారుడు ఉండగా వారికి వివాహాలు అయ్యాయి.ఇద్దరు కుమార్తెలు కుమారుడు విదేశాల్లో ఉండగా తండ్రి మరణ వార్త తెలిసి హుటాహుటిన బయలుదేరారు వారు వచ్చిన తరువాత ఆయన స్వగ్రామమైన ఊటుకూరు వాండ్ల పల్లెలో ఆదివారం ఉదయం 9 గంటలకు ఆయన అంత్యక్రియలు జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఘనంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలు
### భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అభిమానులు




వరంగల్ **(కదిలించే వార్త) జనవరి 24:** తెలంగాణ రాష్ట్ర సమితి రాజ్యసభ సభ్యుడు, పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా యువసేన సభ్యులు భద్రకాళి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ముందుగా అర్చకులు నాగరాజు శర్మ, అరవింద్ శర్మ వద్దిరాజ్ రవిచంద్ర గోత్ర నామాలతో పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనంతో పాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం వరంగల్ పోచంమైదాన్ జంక్షన్ లో వద్దిరాజు రవిచంద్ర యువసేన ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ముఖ్య అతిథిగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్ కేక్ కట్ చేసి సుమారు 300 మందికి ఆహారం, పండ్లు పంపిణీ చేయడం జరిగినది, అనంతరం వద్దిరాజు రవిచంద్ర యువసేన సభ్యులు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బొలుగొడ్డు శ్రీనివాస్, పుష్ప తలయ, ఉమ్మడి వరంగల్ జిల్లా జై గౌడ సంఘం అధ్యక్షుడు మార్క రవి గౌడ్, వద్దిరాజు రవిచంద్ర యువసేన సభ్యులు ఎరుకొండ వినయ్, శారు, బోల్లోజు శ్రీనివాస్ ఎం.డి షారూక్, వాంకుడొత్ తరుణ్, వెంకటేష్, అరవింద్, మణికంఠ, ఎం.డి అబ్బాస్, వినయ్, మహేష్ సంతోష్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## మెడికోవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




వరంగల్ **(కదిలించే వార్త) జనవరి 24:** వరంగల్ తూర్పు నియోజకవర్గం 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కార్పొరేట్ హాస్పిటల్ మెడికోవర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని 27వ డివిజన్ లో శ్రీ గోవిందరాజుల గుట్ట ప్రాంగణం రుద్రమాంబ హై స్కూల్లో నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో ఈసీజీ, బ్లడ్ టెస్ట్, షుగర్ టెస్ట్, యూరిన్ టెస్ట్, బిపి చెకప్, వెయిట్ చెకింగ్, పరీక్షలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి చింతాకుల అనిల్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్ వారు ప్రజల ఆరోగ్యాల పట్ల కార్పొరేట్ సామాజిక భాధ్యత నిర్వర్తిస్తున్నందుకు హాస్పిటల్ యాజమాన్యానికి 27వ డివిజన్ ప్రజలు కృతజ్ఞత భావంతో ఉంటారని భవిష్యత్తులో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు అనేకం నిర్వహిస్తారని భరోసా ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో హాస్పటల్ మేనేజర్ ప్రవీణ్, కోఆర్డినేటర్ కోట సురేష్, ఖల్నాయక్, శరత్, సాగర్, శివ, విజయ్,రాజు,ధనలక్ష్మి,వాణి, అరుణ,సుజాత,డివిజన్ పరిధిలో దాదాపు 200 మంది ఉచిత వైద్య శిబిరంలో ఆరోగ్య పరీక్షలు చేశారు.

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక
శనివారం - 25 - జనవరి - 2025

# బాధిత కుటుంబానికి బిజెపి రాష్ట్ర నాయకుడు విజయ్ చందర్ రెడ్డి ఆర్థిక సాయం



ఆత్మకూర్ (కదిలించే వార్త) జనవరి 24: హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామానికి చెందిన వంగర వసంత ఇటీవల అనారోగ్య సమస్యతో మృతి చెందడంతో తెలుసుకొని వారి దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెసరు విజయచందర్ రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, బలవంతుల రాజు, బీజేవైఎం అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, అల్లి మహేందర్, వంగర నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



హనుమకొండ జిల్లా (కదిలించే వార్త) జనవరి 24:పరకాల పట్టణం 18వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకుడు ఏకు ప్రశాంత్ అనారోగ్యంతో బాధపడుతూ కొద్దిరోజుల క్రితం మృతిచెందగా శుక్రవారం రోజున పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రశాంత్ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రశాంత్ కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దంత సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



వేంపల్లె .(కదిలించే వార్త) జనవరి 24: ప్రస్తుత జీవన శైలిలో ప్రతి ఒక్కరికి దంత సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని కాబట్టి దంత సమస్యలు రాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని డెంటల్ వైద్యుడు బషీర్ అహమ్మద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పులివెందుల రోడ్డులోని మసీదు కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సన దంత ఆసుపత్రిని రిటైర్డ్ ఉపాధ్యాయుడు మీరావల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా డెంటల్ డాక్టర్ బషీర్ అహమ్మద్ మాట్లాడుతూ మానవునికి సోకే అన్ని రోగాలకు కారణం దంతాలు కాబట్టి దంతాలను రక్షించుకొంటే అన్ని అవయవాలు రక్షించు కొన్నట్లేనని చెప్పారు. దంత సమస్యలు ఉన్న వారు దూర ప్రాంతాలకు వెళ్లకుండా వేంపల్లెలో ప్రజలకు అందుబాటులో ఉండేందుకు సనా డెంటల్ ఆసుపత్రిని ప్రారంభించినట్లు చెప్పారు. ఆధునిక, సాంకేతిక మిషన్ ద్వారా దంతాలకు సంబంధించిన రూట్ కెనాల్, ఎత్తు దంతాలు సవరణ లాంటి సమస్యలకు ప్రత్యేకంగా చికిత్స చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.

# బాలికా విద్యను ప్రోత్సహించాలి



చక్రాయపేట(కదిలించే వార్త) జనవరి 24: ప్రతి ఒక్కరూ బాలిక విద్యను ప్రోత్సహించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభాషిని పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మండలంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే విద్యార్థులతో కలిసి ఐసిడిఎస్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ అమలు చేయాలన్నారు. బాల్య వివాహాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. ఆడపిల్లలను సంరక్షిచే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇంటికి ఆడపిల్లనే లక్ష్మి దేవిగా ఉంటుందన్నారు. భ్రూణ హత్యలు జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజశేఖర్ రెడ్డి ఎంఈఓ 2 రవికుమార్ పంచాయతీ సెక్రటరీ విజయ్ కుమార్ నాయక్ , పాటు కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. ఫోటోజి సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రాజశేఖర్ రెడ్డి చక్రాయపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం.



# చెత్త" తో సంపద సృష్టించండి

## -ఈఓఆర్డి రాధాకృష్ణ , సర్పంచ్ చంద్రశేఖర్




కూడేరు(కదిలించే వార్త) జనవరి 24: సేకరించిన చెత్తతో విరివిగా వర్మి కంపోస్ట్ ఎరువు తయారు చేసి సంపద సృష్టించాలని ఈఓఆర్డి రాధాకృష్ణ , సర్పంచ్ చంద్రశేఖర్ సూచించారు. శుక్రవారం కూడేరు మండల పరిధిలోని కొర్రకోడులో ఏర్పాటు చేసిన చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని ఈఓఆర్డి రాధాకృష్ణ సందర్శించారు. తడి పొడి చెత్త సేకరణ ,వర్మి కంపోస్ట్ తయారి పై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య కార్మికులు చెత్తను సేకరించడంలో అలసత్వం వహించవద్దని సూచించారు. వర్మి కంపోస్ట్ ఎరువును పంటల సాగులో వినియోగిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చున్న విషయాన్ని రైతులకు వివరించి వర్మి కంపోస్ట్ ఎరువు కొనుగోలు చేసేలా చూడాలని సిబ్బందికి తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటనారాయణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




# విద్యార్థులు ఏ సమస్యనైనా మనోధైర్యంతో ఎదుర్కోవాలి

## వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం నాయకుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 24: విద్యార్థిని విద్యార్థులు యువతులు చిన్న చిన్న సమస్యలకు పరిష్కారమే లేదన్నట్టుగా, మానసిక ఆందోళనకు గురై ఆత్మహత్యలకు పాల్పడడం సరికాదని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నాయకుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు మనో ధైర్యం నింపడం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామ్ లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులు యువతులు మానసిక సమస్యలకు పరిష్కారం ఉంటుందని ఎవరు కూడా ఒత్తిళ్లకు లోనై తమ నిండు జీవితాలను బలి చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మానసిక వొత్తిల్లను తగ్గించుకోవడానికి, జ్ఞాపక శక్తిని పెంపొందించుకోవడానికి మార్గాలను సూచించారు. రోజువారి కార్యక్రమాలు, కళాశాలలో పరీక్షల కు సిద్ధం కావడం, చదివినది గుర్తు లేకపోవడం, ఎవరైనా అవమానకరంగా గేలిచేసిన ఆత్మహత్యమే శరణ్యం అని భావించడం సరికాదని అన్నారు. తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు ఎన్నో అవకాశాలు ఉంటాయని అన్నారు. యోగ, ధ్యానం తో మానసికంగా ఒత్తిళ్లను, ఎలాంటి ఇబ్బందులనైనా జయించవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం నాయకులు మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల (కదిలించే వార్త) జనవరి 24: హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ఐదేండ్లు ప్రజలు అవకాశం ఇస్తే ఏడాదికే ఐదేండ్లలో రావాల్సిన వ్యతిరేకత ను కాంగ్రెస్ ప్రభుత్వం మూట కట్టుకుంది. ఎక్కడైన ప్రజలు ఇబ్బందులు పడతారు, కష్టపడతారు కానీ కాంగ్రెస్ పాలనలో ఆ పార్టీకి చెందిన నేతలు కార్యకర్తలే ఆ ప్రభుత్వానికి ఎదురుతిరుగుతున్నారు ప్రజలతో పాటు వాళ్లు పడుతున్న ఇబ్బందులను చూసి ఈరోజు మీడియా సమావేశం నిర్వహిస్తున్నాము. గతంలో ప్రజాపాలనలో డెబ్బై ఆరు ప్రశ్నలతో ఇంటింటికి తిరిగి సర్వే చేశారు. ఇప్పుడేమో మళ్లీ గ్రామసభల పేరుతో మళ్లీ దరఖాస్తులు తీసుకోవడంపై ప్రజలు గ్రామాల్లో ఎదురు తిరుగుతున్నారు. అప్పుడేమో ఇండ్లు ఉన్నాయా, బర్రెలు ఉన్నాయా, బండి ఉందా మీ ఆస్తులెన్ని అని లెక్కలు తీసుకోని ఇప్పుడు మళ్లీ ఎందుకు ఇందిరమ్మ ఇండ్లకు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు తీసుకుంటున్నారో చెప్పాలి. మేము పదేండ్లలో గ్రామాల్లో తిరిగాము ఎన్నడూ ప్రజలు మమ్మల్ని ప్రశ్నించలేదు. ఇప్పుడు ప్రజలతో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలే ఈ ప్రభుత్వానికి ఎదురు తిరుగుతున్నారు. గ్రామ సభల్లో ఎమ్మెల్యేలు ఎందుకు పాల్గోనడం లేదు. ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకత ను చూసి భయపడుతున్నారు. పరకాల ఎమ్మెల్యే గ్రామ సభలు వదిలేసి అమెరికాకు కెళ్తున్నాడు వస్తున్నాడు కానీ జనాల్లోకి వెళ్లలేకపోతున్నాడు. మేము పరకాల నియోజకవర్గంలో 3000 ఇండ్లు ఇచ్చినం. అర్హులైన వారు ఏ పార్టీ అని చూడకుండా అందరికిచ్చాము. నేడువరంగల్ లో ఓ ఎమ్మెల్యే మాట్లాడుతూ మా పార్టీ నేతలకు, కార్యకర్తలకు ఇండ్లు ఇస్తాము అంటున్నారు. మాకు పార్టీలతో సంబంధం లేకుండా ఎవరికైన ఇవ్వండి మాకు అభ్యంతరం లేదు.మా ప్రభుత్వ హయాంలో గృహలక్ష్మి పథకంలో అర్హులైన వారికి ఇండ్లు మంజూరు చేస్తే అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం జీవో తెచ్చి వాటిని ఆపేశారు. లబ్దిదారులు అందరూ హైకోర్టుకెళ్తే కోర్టు ప్రభుత్వంపై మొట్టికాయలు వేస్తూ వాళ్లకి ఇండ్లను ఇవ్వమని ఆదేశించింది. అయిన తీరు మార్చుకోకుండా ఇలానే వ్యవహరిస్తే మేము బీఆర్ఎస్ పార్టీ ఇండ్ల లబ్ధిదారులతో ధర్నాలు రాస్తోరోకులు చేస్తూ ప్రభుత్వంపై పోరాడుతాం. కాంగ్రెస్ పాలనలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతుబంధును బొందపెట్టాడు. రైతు భరోసాకు రాం రాం చెప్పారు. మేము సిద్ధం చేసిన రైతుబంధు 7500 కోట్లను ఎవరికిచ్చారో ముఖ్యమంత్రి లెక్కలు చెప్పాలి. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి తూ తూ మంత్రంగా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసి మిగతా హామీలు మరిచారు.నేడు ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు చేస్తున్నారు. గ్రామపంచాయితీలను ఆగం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. పెండింగ్ లో ఉన్న సర్పంచ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి. సర్పంచ్ బిల్లులను విడుదల చేయకుండా పంచాయితీ ఎన్నికలకి ఎలా వెళ్తారొ చూస్తాం. పరకాలలో గెలిచిన ఎమ్మెల్యే ఈ ఏడాదిలో ఎన్ని నిధులు తెచ్చారో చర్చకు రావాలి.నేను గతంలో తీసుకొచ్చిన వంద పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేటేడ్ మార్కెట్ నిర్మాణ పనులను ఆపించేశాడు. పరకాలలో మంజూరు చేయించిన రోడ్లను నిర్మించకుండా అడ్డుకొని పనులు రద్దుచేశారు. గత ఏడాదిగా నిర్మాణ పనులన్నీ నిలిపివేయించాడు ఎమ్మెల్యే. కౌన్సిలర్లు వెళ్లి అడిగితే బెదిరిస్తున్నారంట. పరకాలకు పాత మున్సిపాలిటీ కార్యాలయంలో ఐసీడీఎస్ కార్యాలయం ఎలా పెడతాడు. నేను దానికోసం కార్యాలయ నిర్మాణ పనులకు కొబ్బరి కాయలు కొట్టాను. దమ్ముంటే దాని నిర్మాణం చేపట్టు. నేను తెచ్చిన వాటికి ఉన్న శిలపలకాలను బద్దలు కొట్టియడం నాయకుడి లక్షణమా నేను చేసిన సంక్షేమాభివృద్ధి పనులకు ఉన్న శిలఫలకాలని పగలకొట్టిస్తాడు. నన్ను బచ్చగాడని ఎమ్మెల్యే అంటున్నాడు. దమ్ముంటే అంబేద్కర్ విగ్రహం దగ్గరకు దా..బచ్చగాడు ఎవరూ లుచ్చగాడు ఎవరో తేల్చుకుందాం. నేను చెక్ డ్యాం లకోసం తెచ్చిన డెబ్బై ఐదు కోట్ల రూపాయల పనులను ఆపేశాడు. పరకాల ప్రజలకోసం నన్ను బచ్చాగాడన్న, లుచ్చగాడన్న పడతాను కానీ పరకాల ప్రజలకు అన్యాయం చేస్తే ఊరుకొను. ఎమ్మెల్యే కు దమ్ముంటే సంవత్సర కాలంలో పరకాల నియోజకవర్గంలో నీ మార్క్ ఏంటో చెప్పాలి. కళ్యాణలక్ష్మీలో లంచాలు తీసుకుంటున్నారు, రేషన్ కార్డుల మంజూరుకోసం లంచాలు తీసుకుంటున్నారు. పదేండ్ల పాలనలో నేను కానీ నా పార్టీ నేతలు పైసలు తీసుకోలేదు. కానీ మీరు ఇల్లు కడితే పైసలు అడుగుతున్నారు. కళ్యాణ లక్ష్మీకోసం అడుగుతున్నారు. వీటిని మా పార్టీ శ్రేణులు అడ్డుకుంటారు. ఇప్పటితో ఆగకపోతే రోజూ ఆధారాలతొ పత్రికలకు,ఎలక్ట్రానిక్ మీడియాకు అందచేస్తాం అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ మార్కెట్ చైర్మన్లు, సొసైటీ చైర్మన్లు కమిటీ సభ్యులు, పరకాల పట్టణ, నడికుడ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుంతల మయం అయిపోతున్న రోడ్డు పట్టించుకోని ఉన్నత అధికారులు

## అధికలోడు లారీలు వెళ్తుండడంతో ఈ గుంతలు పడుతున్నాయి

## సారూ జర చూడు మా రోడ్డు అంటున్న ప్రజలు





పులివెందుల (కదిలించే వార్త) జనవరి 24: నిత్యం రద్దీగా ఉండేప్రధాన రహదారి పరిస్థితి చాలా అధ్వానంగా అయిపోతున్నాయని, ఇందుకు కారణం అధికలోడు సిమెంటులారీలు, టిప్పర్లు ఈ రోడ్డుపై వెళ్లడమే కారణమని అధికారులకు తెలిసినా కూడా వారు పట్టించుకోవడంలేదని, లారీ లోడ్ కన్నా అదనంగా 20 టన్నులు 30 టన్నులు వేసుకొని వెళ్లడంతో ఈ రోడ్లు గుంతలు పడుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పులివెందుల-ముద్దనూరు ప్రధాన రహదారి మార్గమధ్యంలో తుమ్మలపల్లి నుండి ఇనగనూరు వరకు ఇనగలూరు నుంచి మల్లెల గ్రామం దాటేంత వరకు వాహనదారులు ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్న ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. రోడ్లపై ఏర్పడ్డ పెద్ద పెద్ద గుంతలతో రాత్రి వేళల్లో అటు వైపు వెళ్ళే ద్విచక్ర వాహనదారులు, వాహనదారులు గమ్యం చేరటం ప్రమాదకరంగా మారింది. ప్రతి రోజు రాత్రి,పగలు అధిక సంఖ్యలో టిప్పర్లు అధిక లోడుతో సిమెంటు లారీలు ఈ రోడ్లపై ప్రయానిస్తుండటంతో రోడ్డు ధ్వంసమై ప్రమాదకర స్థాయిలో గుంటలు ఏర్పడ్డాయి. ప్రభుత్వము ఆ గుంటలను పూడిపించినప్పటికీ మళ్లీ అధికలోడు వాహనాలు వెళ్లడంతో మళ్లీ గుంతలు పడుతున్నాయని గ్రామాల ప్రజలు అంటున్నారు. ప్రజలు ప్రశ్నించిన ప్రతి సారి అధికారులు తూతూ మంత్రంగాగుంతలను తాత్కాలికంగా పూడుస్తున్నప్పటికి,అధిక లోడ్ లారిల వల్ల కొద్దీ రోజులకే తిరిగి గుంతలు ఏర్పడుతున్నాయి. కొద్ది రోజుల క్రితం ఈ గుంతలలో పడి ఒక లారీ అదుపుతప్పి బోల్తా పడిన విషయం అందరికీ తెలిసినదే, గత నెలలో ఒక ఉద్యోగి భోజనానికి ఇంటికి వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం కూడా తెలిసినదే, ప్రమాదాలకు గురవుతున్న ఈ రోడ్డును మాత్రం పూర్తిగా బాగు చేయకపోవడం తో పాటు అధిక లోడు లారీలను నియంత్రించాల్సిన అధికారులే లంచాలు తీసుకుంటూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు. ఈ గుంతలు రోడ్డుతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఉన్నత అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్డు మరమ్మతులు చేయించి అధికలోడు వేసుకొని తిరిగే సిమెంటు లారీలను ,టిప్పర్లను అదుపు చేయాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు. పివిఎల్ గుంతలమైన ప్రధాన రహదారి

# ఎంఎం హళ్ళిలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం



కూడేరు (కదిలించే వార్త) జనవరి 24: కూడేరు మండల పరిధిలోని హళ్లిలో శు క్రవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పశువైద్యాధికారిని శ్వేత పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు .అవసరమైన వాటికి మందులు అందజేశారు. నట్టల నివారణ మందు తాపారు .పశువులకు వచ్చే వ్యాధుల గురించి పశు పోషకులకు వివరించారు. వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటే పశువులు వ్యాధుల బారిన పడవని ఆమె సూచించారు .కార్యక్రమంలో ఏహెచ్ఏ ఎర్రిస్వామి ,సర్దార్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ కాలేజీ పై చర్యలు తీసుకోవాలి




పులివెందుల (కదిలించే వార్త) జనవరి 24: అనంతపురం నారాయణ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి చరణ్ గురువారం మూడో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నారాయణ సంస్థ వైఖరిని ఖండిస్తూ తగు చర్యలు తీసుకోవాలని వైయస్ఆర్ స్టూడెంట్ యూనియన్ నాయకులు రామ లక్ష్మణ్ రెడ్డి రాఘవేంద్ర రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మీ రాజకీయాల కోసం కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకునేది ఏమైనా ఉందా లేదా అని సీఎం నారా చంద్రబాబునాయుడును ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని వారు డిమాండ్ చేశారు..

# చిరుధాన్యాలపై అవగాహన

## - ప్రాసెసింగ్ యంత్రాల సందర్శన



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 24: పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, తిరుపతి వారు అఖిల భారత జొన్న మరియు చిరుధాన్యాల సమన్వయ పరిశోధన పథకం వారి షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక 2024-25 భాగంగా "చిరుధాన్యాలపై అవగాహన మరియు ప్రాసెసింగ్ యంత్రాల సందర్శన" అనే అంశం మీద ఎస్సి కులానికి చెందిన 30 మందికి శిక్షణా కార్యక్రమం శుక్రవారం అనగా జనవరి 24వ తేదిన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నుంచి వచ్చిన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. ఎస్. కలీముల్లా చిరుధాన్యాల ఉపయోగాలు, ఆవశ్యకత, పోషకాలు, యంత్రాలు పై సంపూరణ అవగాహన కలిగించేలా కార్యక్రమంలో సుదీర్ఘంగా ప్రసంగించారు. డాక్టర్. ఎస్. కలీముల్లా మాట్లాడుతూ ఆహార సంక్షోభంతో ఉన్న కుటుంబాలు పోషకార ఒత్తిడితో బాధపడుతున్నారని, చిరుధాన్యాలు తీసుకోవటం వలన పోషకాలు పుష్కలంగా మన శరీరానికి అందుతాయని చెప్పారు. అనంతరం అధ్యాపకురాలు డాక్టర్ కీర్తి రెడ్డి చిరుధాన్యాల నుండి విలువ ఆధారిత ఉత్పత్తులు అనే అంశం మీద ప్రసంగించారు. అనంతరం అధ్యాపకుడు డాక్టర్. సాయి శ్రీనివాస్ కళాశాలలో ఉన్న ఎల్.బి.ఐ సెంటర్ లో చిరుధాన్యాల యంత్రాల పనితీరును, వివరాలను వివరించి మరియు స్వయంగా కొర్రలును శుద్ధి చేయటం, పొట్టు తీయటం, రవ్వ చేయటం ప్రదర్శన చేసి కార్యక్రమానికి వచ్చిన అభ్యర్థులుకు చూపించారు. అధ్యాపకుడు డాక్టర్. జాకిర్ బాషా కళాశాలలో చిరుధాన్యాలతో కుకీస్, కేక్ తయారు చేయు విధానం ప్రదర్శన చేసి వచ్చిన అభ్యర్థులుకు చూపించారు. ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమానికి వచ్చిన అభ్యర్థులకు శిక్షణా కార్యక్రమం కిట్, సర్టిఫికెట్లతో పాటు కొర్ర రవ్వ, రాగి మాల్ట్, మరియు జొన్న, రాగి, సజ్జలతో తయారు చేసిన లడ్డులు, చిరుధాన్యాలు సావరీస్ ఉచితంగా పంపిణి చేసారు. కార్యక్రమానికి వచ్చిన అభ్యర్థులు శిక్షణా కార్యక్రమంలో ఎన్నో విషయాలను తెలుసుకున్నామని సభలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, కళాశాల ఎల్.బి.ఐ అధికారి ఇంజనీర్ నజ్మా, అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకిర్ బాషా, స్నేహిత అమృత హస్తం అధ్యక్షులు రాజు, కళాశాల పీ.డి రాజశేఖర్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అభ్యర్థులు పాల్గొన్నారు.



# లింగాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బాలికాదినోత్సవం.

## లింగ వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

## లింగాల జిల్లాపరిషత్ హైస్కూలు హెడ్మాస్టర్ ప్రసాద్






లింగాల (కదిలించే వార్త) జనవరి 24: జాతీయ బాలికా దినోత్సవాని పురస్కరించుకొని మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో లింగాల జిల్లాపరిషత్ హైస్కూలులో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు, అంగన్వాడి సూపర్వైజర్లు శ్రావణి, వెంకటలక్ష్మి తదితరులు విద్యార్థులకు బాలికాదినోత్సవ ప్రాముఖ్యత, పౌష్టికాహార ప్రాధాన్యత, డయల్ 1098 , మహిళల పట్ల జరుగుతున్న అరాచకాలకు వ్యతిరేకంగా నిర్భయ, దిశ, ఫోక్సోచట్టాల పై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం బేటీ బచావో, బేటీ పడావో అనే నినాదాలతో హైస్కూలు విద్యార్థినులచే గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత దేశంలో ప్రతి వెయ్యి మంది పురుషులకు కేవలం 930 మంది మాత్రమే మహిళలు ఉన్నారని, ఇది అత్యంత ఆందోళన కలిగించే అంశమని, మహిళల్లో నిరక్షరాస్యత, పౌష్టికాహారలేమి, బాలికల అక్రమరవాణా, మహిళలపైఅత్యాచారాలు తదితర కారణాలవల్ల దేశ భవిష్యత్తు అంధకారమవుతోందని, అందుకే బాలికలవిద్య, పోషకాహారం, ఆరోగ్యం, బాలికల అక్రమరవాణా, బాల్యవివాహాల నియంత్రణ, తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పిం చేందుకు కేంద్ర ప్రభుత్వం 2008 జనవరి 24 నుండి ప్రతియేటా జాతీయ బాలికా దినోత్సవం నిర్వహిస్తోందని, ప్రధాని నరేంద్రమోడీ బేటీ బచావో, బేటి పడావో కార్యక్రమం ద్వారా మహిళా అభ్యున్నతికి పెద్దపీట వేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల విద్యాసహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి , ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రావణి, వెంకటలక్ష్మి, అంగన్వాడి టీచర్స్ సుగుణ, శిరీష, అరుణ, నాగేశ్వరి, వనజ లక్ష్మి, హైస్కూలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేసిన శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్

## సందేశాత్మక చిత్రాలను ప్రజలు ఆదరించా




హనుమకొండ (కదిలించే వార్త) జనవరి 24: హనుమకొండ జిల్లా కేంద్రంలోని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ చేతుల మీదుగా మాతృక మూవీస్ క్రియేషన్స్ పై నిర్మిస్తున్న జీవా మత్తు వదలరా భవిత నీదేరా అనే షార్ట్ ఫిలిం ఫస్ట్ లుక్ పోస్టర్ ను ఆవిష్కరించారు.నేటి యువత, ప్రజలకు డ్రగ్స్ , మత్తుపదార్థాల నిర్మూలన పై అవగాహన అవసరమన్నారు. ఇటువంటి మంచి సందేశాత్మక చిత్రాలను ప్రజలు ఆదరించాలన్నారు లారా ఫిలిం డైరెక్టర్ , చార్వాక మాతృక టీవీ ఎండీ మాట్లాడుతూ మాతృక టీవీ ని ఆదరించిన ప్రజలు మాతృక మూవీ క్రియేన్స్ ద్వారా విద్యార్థులు, యువత మత్తుకు బానిస కావద్దని తెలంగాణలో పట్టణాల నుండి పల్లెలకు సైతం డ్రగ్ కల్చర్ అలవాటైందని దీనికి ముఖ్యంగా విద్యార్థులు యువత బలవుతున్నారని బంగారు భవిష్యత్తును డ్రగ్స్ కు బానిసై జీవితం నాశనం చేసుకోవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో మాతృక మూవీ క్రియేషన్స్ కోర్దినేటర్ పెండ్యాల సుమన్ పాల్గొన్నారు.

# పౌష్టికాహార లోపంతో రక్తహీనత

## -మండల వైద్యాధికారి లక్ష్మీనారాయణ



కూడేరు(కదిలించే వార్త) జనవరి 24: పౌష్టికాహార లోపంతో రక్తహీనత ఏర్పడుతుంది.. కాబట్టి ప్రతి గర్భిణీ తప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని కూడేరు మండల వైద్యాధికారి లక్ష్మీనారాయణ సూచించారు. శుక్రవారం కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్ రక్త పరీక్షలు నిర్వహించారు. కొందరిలో రక్తం తక్కువగా ఉండడంతో ఐరన్ మాత్రలు అందజేశారు. డాక్టర్ లక్ష్మీనారాయణ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ యశోద , ఎంఎల్ హెచ్పి లు ,ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# ఆరోగ్యానికి భరోసానిచ్చే అరటిపండు..



అనేక పోషకాలతో నిండిన అరటిపండు.. ఆరోగ్యానికి భరోసా ఇస్తుంది. వివిధ దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షిస్తుంది. ఎనర్జీ బూస్టర్ గానూ పనిచేస్తుంది. దీనిని రోజూ తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. అరటిపండు పొటా షియం, మెగ్నీ షియం, విటమిన్ బి6, ఫాస్ఫరస్ వంటి విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉంటుంది. జీర్ణశక్తిని బలోపేతం చేయడంతోపాటు ఎముకల బలానికీ, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలోనూ ముందు ఉంటుంది. బరువుతోపాటు రక్తంలో చక్కెరనూ నియంత్రణలో ఉంచుతుంది. అయితే.. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న అరటిపండు.. కొందరికి అనారోగ్యాలను తెచ్చిపెడుతుంది. అలర్జీలు, శ్వాసకోశ సమస్యలు, ఆస్తమా బాధితులూ.. అరటిపండుకు దూరంగా ఉంటేనే మంచిది. అలాంటివారు అరటిపండు తింటే.. అలర్జీ రియాక్షన్స్ ఎక్కువయ్యే ప్రమాదం ఉంటుంది. మలబద్ధకం, గ్యాస్ సమస్యలు ఉన్నవారు కూడా అరటిపండును మితంగానే తీసుకోవాలి. ఎక్కువగా తింటే.. మలబద్ధకం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంటుంది. అంతేకాకుండా కడుపునొప్పి, గ్యాస్ సమస్యలు, కడుపుబ్బరం వంటి సమస్యలు వచ్చే అవకాశమూ ఉంది. కిడ్నీ సమస్యలతో బాధపడేవారు అరటిపండును ఎక్కువగా తినకూడదు. ఇందులో పొటాషియం అధికంగా లభిస్తుంది. దీన్ని ఎక్కువగా తీసుకుంటే.. మూత్రపిండాలకు పొటాషియాన్ని విసర్జించడం కష్టమైపోతుంది. అరటిపండులో ఉండే పొటాషియం.. బీపీ బాధితులకు చేటు చేస్తుంది. అధిక రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నవారు ఈ పండును తినకుంటేనే మంచిది. అధిక బరువుతో బాధపడేవారు, బరువు తగ్గుదామని అనుకునేవారు కూడా అరటిపండును ఎక్కువగా తినకూడదు. అరటిపండులో ఫ్రక్టోజ్ ఎక్కువ. దీంతో.. రక్తంలో చక్కెర స్థాయులు పెరుగుతాయి. అవి కొవ్వుగా మారి.. మరింత బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. అరటిపండులో చక్కెర శాతం ఎక్కువ. అందువల్ల.. మధుమేహ రోగులకు ఇది అంతగా మేలు చేయదు. కాబట్టి, డయాబెటిస్ సమస్యలు ఉన్నవారు దీన్ని పక్కనపెట్టడమే మంచిది.



# గుడ్డు మొత్తం తింటున్నారా.. తెల్లసొన మాత్రమేనా..

పిడికెడంత కూడా ఉండని గుడ్డు పోషకాల గని. తక్కువ ధరలో ప్రొటీన్లు పుష్కలంగా అందించే ఏకైక ఆహారం ఇదే. అదీగాక చాలా మందికి ఎగ్ ఫేవరెట్. కానీ, ఒక్కొక్కరు ఒక్కోలా తినడానికి ఇష్టపడతారు. కొందరికి మొత్తం తినటం నచ్చితే.. ఇంకొంతమంది గుడ్డులోని తెల్ల భాగాన్ని మాత్రమే తింటారు. నిజానికి, గుడ్డులోని తెల్లసొన మరియు పచ్చసొన రెండూ మీ శరీరానికి మేలు చేస్తాయి. గుడ్డులోని పచ్చసొనలో కొవ్వు శాతం ఎక్కువగా ఉంటుందని తినడం మానేస్తారు. మరి, గుడ్డు పూర్తిగా తినటం మంచిదా? తెల్లసొన మాత్రమే తినాలా? ఈ విషయం గురించి పోషకాహార నిపుణులు ఏమని చెబుతున్నారో తెలుసుకుందాం. ఒక గుడ్డులో 6 గ్రాముల ప్రొటీన్, 5 గ్రాముల కొవ్వు ఉంటుంది. ఇది తింటే శరీరానికి 72 కేలరీలు దక్కుతాయి. మొత్తం గుడ్డు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే.. మొత్తం గుడ్డులో విటమిన్ ఎ, డి, ఇ లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ కళ్లకు, ఎముకల ఆరోగ్యానికి, రోగనిరోధక శక్తికి ఎంతో అవసరం. ఇందులోని విటమిన్ 12, ఫోలేట్ లక్షణాలు ఎర్ర రక్త కణాలు ఏర్పడటానికి, మెదడు మెరుగైన పనితీరుకు సహాయపడతాయి. ఐరన్, జింక్ గుడ్డులో సమృద్ధిగా ఉంటుంది. ఈ ఖనిజాలు ఆక్సిజన్ రవాణాలో సహాయపడతాయి. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. మెదడు అభివృద్ధికి, కాలేయం సక్రమంగా పనిచేయడానికి గుడ్లలో ఉండే కోలిన్ చాలా అవసరం. గుడ్డులోని ప్రొటీన్లు కండరాల నిర్మాణానికి, కోలుకోవడానికి అద్భుతంగా పనిచేస్తాయి. దీంట్లో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి హార్మోన్ల సమతుల్యతను కాపాడి శరీర బలాన్ని పెంచుతాయి. గుడ్డ తెల్లసొనలో ఫ్యాట్ శాతం దాదాపు సున్నా. ప్రొటీన్ 3.6 గ్రాములు. ఇది మాత్రమే తినేవారికి 17 కెలోరీలు లభిస్తాయి. ఎగ్ వైట్ తింటే కలిగే ప్రయోజనాలు.. విటమిన్లు, మినరల్స్ వంటి పోషకాలు గుడ్డులోని తెల్లసొనలో తక్కువ పరిమాణంలో ఉంటాయి. గుడ్డులోని తెల్లసొనలో రిబోఫ్లావిన్ ఉంటుంది. ఇది ఎనర్జీ లెవల్స్‌ను పెంచడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే సెలీనియం యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. క్యాలరీలను తక్కువగా తీసుకోవాలని కోరుకునేవారికి తెల్లసొన ఆరోగ్యకరమైన ఎంపిక. తెల్లసొన మాత్రమే తినేవారికి ఇందులోని స్వచ్ఛమైన ప్రోటీన్లు అదనపు కొవ్వు లేకుండా మీ కండరాలను దృఢంగా చేస్తాయి. గుడ్డులోని తెల్లసొనలో కొలెస్ట్రాల్ ఉండదు. కాబట్టి కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలని ప్రయత్నించే వారికి ఎగ్ బెస్ట్ ఛాయిస్.

మొత్తం గుడ్డు తెల్లసొన :

పోషకాలు, శక్తి అధికంగా ఉండే ఆహారాన్ని కోరుకునే వారికి సంపూర్ణ గుడ్లు ఆరోగ్యకరమైన ఎంపిక. మొత్తం గుడ్డులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. అయితే, కొలెస్ట్రాల్ తగ్గించుకునేందుకు తక్కువ ఫ్యాట్, అధిక ప్రోటీన్ కావాలంటే తెల్లసొన మాత్రమే తినండి.

# ప్రొటీన్ ఎక్కువగా తీసుకుంటున్నారా..

## ఈ సైడ్ ఎఫెక్ట్స్ తప్పవు



మనిషి ఆరోగ్యానికి ప్రోటీన్ ఎంతో మేలు చేస్తుంది. కానీ, మోతాదు మించితే రక్తంలో కలిసే ప్రొటీన్ విషంగా మారుతుంది. అందుకే మనిషి బరువును బట్టి అవసరమైన ప్రొటీన్ ను లెక్కగట్టి తీసుకోవాలంటున్నారు నిపుణులు. కిలో శరీరబరువుకు 0.8 గ్రాముల ప్రొటీన్ మాత్రమే అవసరం. కాబట్టి మీ బరువును బట్టి మీకెంత ప్రొటీన్ అవసరమో లెక్క వేసుకోవచ్చు. బరువు తగ్గేందుకు, కండరాల నిర్మాణానికి, కణాల రిపేర్ చేయడానికి ప్రొటీన్ చాలా అవసరం. అయితే ప్రొటీన్ అధికంగా ఆహారాన్ని అపరిమితంగా తింటే మాత్రం ఆరోగ్య సమస్యలు వస్తాయి.

### దాహం పెరుగుతుంది

శరీరంలో ప్రొటీన్ ఎక్కువైతే శరీరం నీరసించి పోతుంది. తీవ్రమైన దాహం కలుగుతుంది. ఎందుకంటే.. అధిక ప్రొటీన్ వల్ల శరీరానికి ఎక్కువ నీరు కావాల్సి వస్తుంది. దాని వల్ల విపరీతమైన దాహం వేస్తుంది. దీనికి కారణం ప్రొటీన్లో ఉండే నత్రజని. ఇది అధికంగా రక్తంలో చేరడం వల్ల ఇలాంటి మార్పులు కలుగుతాయి. దీని వల్ల మూత్రపిండాలపై అధిక భారం పడుతుంది. వ్యర్థాలను బయటకు పంపేందుకు అధికంగా కష్టపడాల్సి వస్తుంది. ఎంత నీరు తాగిన శరీరానికి సరిపోదు. దీనివల్ల శరీరం బలహీనంగా మారిపోతుంది. తలనొప్పి ఎక్కువైపోతుంది. బరువు తగ్గి సన్నగా మారిపోతారు.

### నోటి దుర్వాసన దీని లక్షణమే..

చాలా మంది నోటి దుర్వాసనతో బాధపడుతుంటారు. ఇందుకు ఆహారంలో అధిక ప్రొటీన్ కూడా కారణమేనంటున్నారు. ప్రొటీన్లో ఉండే రెండు ఆమ్లాల తీవ్రమైన దుర్గంధాన్ని కలిగిస్తాయి. ఇందుకోసం కూడా అధికంగా నీళ్లు తాగాల్సి వస్తుంది.

### మలబద్ధకం

ప్రొటీన్ శరీరంలో అధికమైతే మలబద్ధకం సమస్య కూడా ఎక్కువవుతుంది. కార్బోహైడ్రేట్లు తగ్గి, ప్రొటీన్ పెరిగితే మాత్రం ఈ సమస్య మరీ తీవ్రంగా మారుతుంది. ప్రొటీన్ ఉండే ఆహారం అధికంగా తిన్నామనిపిస్తే, కార్బోహైడ్రేట్లు ఉండే ఆహారాన్ని అధికంగా తినాలి.

### ప్రొటీన్ అధికంగా ఉండే పదార్థాలు...

కొన్ని ఆహారాల్లో ప్రొటీన్ అధికంగా దొరుకుతుంది. మటన్, చికెన్, గుడ్లు , చేపలు, రొయ్యలు, పాలు, పెరుగు, చీజ్, నట్స్ (బాదం, జీడిపప్పు,వాల్నట్స్, గుమ్మడి గింజలు, నువ్వులు, సన్ ఫ్లవర్ గింజలు, టోఫు, అన్ని రకాల బీన్స్, శెనగలు... వీటన్నింటిలో ప్రొటీన్ ఉంటుంది.

### ఒంటి నొప్పులు..

# రెండు కోట్లు ఇచ్చుకో

**దానికి ప్రతిఫలంగా ఎనిమిది కోట్లు విలువగల ఫేక్ మిలటరీ పట్టా పుచ్చుకో!!!?**

**1974 లో మా తాత పేరుపై ఐదు ఎకరాలకు డిపట్టా ఇచ్చారు.**

**- బోగస్ మిల్ట్రీ పట్టా ఐదు ఎకరాలు చేయించుకున్న శ్రీనివాస్ రెడ్డి!!!?**

**-లక్షల లక్షల తీసుకున్న రెవెన్యూ అధికారులు**

**-రెవెన్యూ అధికారులు బోగస్ పట్టాదారుడు శ్రీనివాస్ రెడ్డి ల పై క్రిమినల్ కేసు నమోదు చేసి న్యాయం చేయండి.**

**జిల్లా ఎస్పీ కలెక్టర్ కు బాధిత రైతులు మొర**




అనంతపురం, **(కదిలించే వార్త) జనవరి 24:** అనంతపురం... మా తాతగారైన పెద్దపూరి చెన్నప్ప తండ్రి కొండప్ప పేరుపైన అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామం సర్వేనెంబర్ 314/1 లో ఐదు ఎకరాల భూమి ఉంది. 1974లో అప్పటి ప్రభుత్వం డి పట్టా మంజూరు చేసింది. 1974 నుంచి ఐదు ఎకరాల భూమిలో బోరు వేసి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. 1991లో పెద్దపూరి చెన్నప్ప మరణించడంతో వారసులమైన మేము పెద్దపూరి కిరణ్ కుమార్ పెద్దపూరి లక్ష్మన్న పెద్దపూరి సూర్యప్రకాష్ లు పై భూమిని సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నాం.



1983 సంవత్సరంలో ఏ డి బి అనంతపురం శాఖ బ్యాంకులో మల్బరీ పంట పండించుకోవడానికి రుణం కూడా తీసుకున్నామన్నాం. 1983 లో అనంతపురం రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ పై భూమికి సంబంధించిన ఇ సీ ను కోరగా అందులో కూడా మా తాత తండ్రి పేర్లు ఉన్నాయనీ బాధిత రైతులు శుక్రవారం అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా బాధిత రైతులు పెద్దాపురం కిరణ్ కుమార్ పెద్దాపూర్ లక్ష్మన్న పెద్దాపురి సూర్యప్రకాష్ రవీంద్ర లతో పాటు మద్దతుగా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ రాష్ట్ర కమిటీ సభ్యులు నెరిమెట్ల ఎల్లన్న లు విలేకరులతో మాట్లాడారు. -రెవిన్యూ అధికారులు లక్షల లక్షలు డబ్బులు తీసుకుని మిలిటరీ పట్టా చేయించి మోసం చేశారు- గుట్టు చప్పుడు కాకుండా తమకు తెలియకుండా 2021 లో పై సర్వే నెంబర్ గల ఐదు ఎకరాల భూమిని అప్పటి అనంతపురం తాసిల్దార్ లక్ష్మీనారాయణ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ శ్రీరాములు ఆర్ ఐ విష్ణు తేజ వి ఆర్ ఓ సాకే లక్ష్మయ్య రికార్డ్ అసిస్టెంట్ ఈశ్వర్ రెడ్డి లు లక్షల లక్షల రూపాయలు తీసుకుని ధర్మవరం పట్టణానికి చెందిన మాజీ సైనికుడు నారా శ్రీనివాస్ రెడ్డి తండ్రి నాగిరెడ్డి పేరుపైన మా హక్కు అనుభవంలో అన్న భూమిని బోగస్ మిలిటరీ పట్టా సృష్టించి, వెబ్ ల్యాండ్ ఆన్లైన్లో పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా చేయించి అందజేసి తమకు మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో 2022 నుంచి మా భూమిని ఆన్లైన్ లో నమోదు చేయాలని తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగామని.. చివరకు జిల్లా ఎస్పీ కలెక్టర్లకు ఫిర్యాదు రూపంలో తెలియజేశామన్నారు. 1954 లో డిపట్టా ఇచ్చినట్లు ఉంటే. ఎన్ఓసి ఇవ్వడానికి అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తేల్చి చెప్పారని బాధిత రైతులు తెలిపారు. బోగస్ మిలిటరీ పట్టా తీసుకున్న మాజీ సైనికుడు శ్రీనివాస్ రెడ్డి రెవిన్యూ అధికారులను విచారించి కేసు నమోదు చేసి న్యాయం చేయాలని బాధిత రైతులు జిల్లా కలెక్టర్ ఎస్పీలకు మొర పెట్టుకున్నారు. బాధిత రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటాలు చేస్తామని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటింగ్ రాష్ట్ర కమిటీ సభ్యులు నిర్మెట్ల ఎల్లన్న, పోల వీరాంజనేయులు ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర కార్యదర్శి మీనుగ రామాంజనేయులు, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫోటో రైట్ అప్ ఏటీపీ ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధిత రైతులు

# తాటిబెల్లంలో ఉండే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు..



మన చుట్టూ ఉండే ప్రకృతిలో ఎన్నో ఆరోగ్యకరమైన ఆహారాలు అందుబాటులో ఉన్నాయి. కానీ చాలా మంది మాత్రం రోజూ అనారోగ్యకరమైన ఆహారాలనే తింటున్నారు. బేకరీ పదార్థాలు, జంక్ ఫుడ్, నూనె పదార్థాలు, స్వీట్లను ఎక్కువగా తింటున్నారు. దీని వల్ల రోగాల బారిన పడుతున్నారు. అయితే ఆరోగ్యకరమైన ఆహారాలను రోజూ తింటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ఎలాంటి రోగాలు రాకుండా చూసుకోవచ్చు. ఇక ప్రకృతి మనకు అందిస్తున్న ఆరోగ్యకరమైన ఆహారాల్లో తాటి బెల్లం కూడా ఒకటి. దీన్ని మనం రహదారుల పక్కన చూడవచ్చు. చాలా మంది తాటిబెల్లాన్ని విక్రయిస్తుంటారు. అయితే తాటి బెల్లంను అది ఉన్న రంగు కారణంగా చాలా మంది ఇష్ట పడరు. కానీ ఇది అందించే ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే తాటి బెల్లంను ఇప్పుడే తినడం మొదలు పెడతారు. అన్ని ఆరోగ్య ప్రయోజనాలను ఇది అందిస్తుంది.

### రక్తహీనతకు ఔషధం..

తాటిబెల్లంలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. దీంతో రక్తం ఎక్కువగా తయారవుతుంది. రక్తహీనత సమస్య ఉన్నవారికి తాటిబెల్లం చక్కని ఆప్షన్ అని చెప్పవచ్చు. రోజువారి ఆహారంలో తాటిబెల్లాన్ని తింటుంటే రక్తహీనత నుంచి బయట పడవచ్చు. అలాగే ఇందులో మెగ్నిషియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా నరాల బలహీనత తగ్గుతుంది. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు తాటిబెల్లంను ఆహారంలో భాగం చేసుకుంటే ఈ సమస్య నుంచి బయటపడవచ్చు. దీంతో కండరాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. కండరాలు పట్టుకుపోకుండా చూసుకోవచ్చు.

### ఎముకల ఆరోగ్యానికి..

తాటిబెల్లంలో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో ఎముకలు బలంగా మారుతాయి. తాటిబెల్లంలో పొటాషియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. కనుక హైబీపీ ఉన్నవారికి తాటిబెల్లం ఒక వరం అనే చెప్పవచ్చు. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. తాటిబెల్లాన్ని మహిళలు తినడం వల్ల నెలసరి సమయంలో వచ్చే సమస్యలను తగ్గించుకోవచ్చు. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. శరీరంలో దెబ్బ తిన్న కణజాలానికి మరమ్మత్తులు చేస్తాయి. దీంతో స్త్రీలలో వచ్చే సమస్యలు తగ్గుతాయి.

### జీర్ణ సమస్యలకు..

తాటిబెల్లంలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది మలబద్ధకం, అజీర్తి సమస్యలను తగ్గిస్తుంది. శరీరంలోని టాక్సిన్లను బయటకు పంపుతుంది. క్యాన్సర్ కారకాలతో పోరాడి క్యాన్సర్‌ను నివారించే గుణాలు కూడా ఇందులో ఉన్నాయి. అలాగే తాటిబెల్లంను తింటే పొడి దగ్గు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. రోజూ ఒక టీస్పూన్ తాటిబెల్లం తినడం వల్ల మైగ్రెయిన్ నుంచి ఉపశమనం పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. అధిక బరువును తగ్గించేందుకు ఈ బెల్లం ఎంతగానో పనిచేస్తుందని డాక్టర్లు సైతం చెబుతున్నారు. కనుక తాటి బెల్లం మీకు కనిపిస్తే విడిచిపెట్టకుండా కొని తెచ్చి వాడండి. అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

# ప్రశ్న టీవీ పై ఎమ్మెల్యే దగ్గుపాటి 4వ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

**గత కొన్ని రోజులుగా కూటమి ప్రభుత్వంతో పాటు ఎమ్మెల్యే దగ్గుపాటిపై కించపరిచేలా వార్తలు**

**వ్యక్తిగత అంశాలు, అసభ్య పదజాలంతో వార్తలు ప్రసారం చేస్తున్నారని ఫిర్యాదు**

**ప్రశ్న టీవీ పై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**



అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) జనవరి 24:** గత కొన్ని రోజులుగా తెలుగుదేశం పార్టీతో పాటు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ.. వార్తలు ప్రసారం చేస్తున్న ప్రశ్న టీవీ మరియు ప్రశ్న టీవీ టీం పై 4వ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. స్వయంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ఈ ఫిర్యాదును నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ కు తన సిబ్బంది ద్వారా పంపించారు. హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న ప్రశ్న టివిలో కొన్ని రోజులుగా కూటమి ప్రభుత్వం ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ప్రతిష్ట దెబ్బతిన విధంగా వార్తలు ప్రసారం చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా తన వ్యక్తిగత, తెలుగుదేశం పార్టీ వ్యక్తుల వ్యాపారాలను లక్ష్యంగా చేసుకుని అత్యంత అభ్యంతరకరమైన వార్తలు ప్రసారం చేస్తున్నట్లు వివరించారు. తమని కించపరిచే విధంగా దూషిస్తూ దూషణాత్మకమైన కంటెంట్‌ను ప్రసారం చేస్తున్న "ప్రశ్న ఏ టీమ్ ప్రశ్న" పై ఫిర్యాదు చేశారు. నా కుటుంబ విషయాలు, ఛానెల్‌లోని కంటెంట్‌లో అసభ్య పదజాలం, అనుచితమైన ట్రోలింగ్, రెచ్చగొట్టబడే దాడులు ఉన్నాయన్నారు. ఇవన్నీ నాతోపాటు టీడీపీ కార్యకర్తలు, అభిమానుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. ప్రశ్న టీవీ ప్రసారం చేసిన వాటిని ఆధారాలతో సహా నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ లో అందజేశారు. వెంటనే వీటిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ఫిర్యాదు చేసిన వాటిలో అన్ని అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని సీఐ స్పష్టం చేసినట్లు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది తెలిపారు.

# ఫ్రిజ్‌లో అన్నం ఎన్ని రోజులు నిల్వ చేయాలో తెలుసా..

ఎంతమందికి ఎంత అన్నం వండాలనేది మనలో చాలామందికీ తెలీదు. ఒకవేళ కొలత ప్రకారమే చేసినా ఎవరో ఒకరు తినటం మానేస్తే మిగిలిపోతుంటుంది. ఇది ప్రతిఒక్కరి ఇంట్లో రోజూ జరిగేదే. కూరలు, పచ్చళ్లు లాంటివి మిగిలిపోతే ఫ్రిజ్‌లో పెట్టి తర్వాత వేడి చేసుకుని తిన్నా ఏం కాదు. కానీ, అన్నం అలా తినటం చాలా కష్టమైనా బయట పడేయలేక మరుసటి రోజైనా తినొచ్చని ఫ్రిజ్‌లో పెట్టేస్తుంటారు. పనిలో పడి ఆ విషయం మర్చిపోతుంటారు చాలామంది. కొన్ని రోజుల తర్వాత అకస్మాత్తుగా మిగిలిపోయిన అన్నం ఫ్రిజ్‌లో ఉంచినట్లు గుర్తొస్తుంది. తీసి చూస్తే బాగున్నట్టే కన్పించేసరికి ఈ అన్నం బాగుందా? చెడిపోయిందా? అనే ప్రశ్న తలెత్తవచ్చు. మరి, వండిన అన్నాన్ని ఫ్రిజ్‌లో ఎన్ని రోజులు నిల్వ చేయాలి? ఎన్నిసార్లు వేడి చేసుకుని తినాలి? లేకపోతే ఏమవుతుంది అనే విషయాలు తెలుసుకుందాం.. ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారం కచ్చితంగా ఇన్ని రోజులా పాడవకుండా ఉంటుందని గ్యారెంటీగా చెప్పలేం. ఎందుకంటే, చాలామంది ఎప్పుడో ఉదయం వండిన అన్నం సాయంత్రానికి ఫ్రిజ్‌లో పెట్టేస్తుంటారు. ఇలా చేయడం మంచిది కాదు. అలా అని కాస్త వేడిగా ఉన్నప్పుడే పెట్టడమూ కరెక్ట్ కాదు. వండిన కాసేపటికి చల్లబడిందని నిర్ధారించుకున్నాకే అన్నం రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి.



### అన్నం మళ్లీ వేడి చేస్తే?

చాలా సార్లు వేడి చేసిన అన్నం తర్వాత గట్టిపడుతుంది. అటువంటి పరిస్థితిలో పూర్తిగా వేడిగా అయ్యేలా చూసుకోండి. రెండుసార్లకు మించి అన్నం వేడి చేస్తే విషపూరితం అవుతుంది.

### అన్నం సరిగ్గా నిల్వ చేయడానికి చిట్కాలు :

ఫ్రిజ్‌లో నిల్వ చేయడానికి ముందు అన్నాన్ని పూర్తిగా చల్లబరచండి. వేడి వేడి అన్నాన్ని ఫ్రిజ్‌లో నిల్వ ఉంచడం వల్ల తేమ పెరిగి బ్యాక్టీరియా వేగంగా వృద్ధి చెందుతుంది. ఎల్లప్పుడూ అన్నం గాలి చొరబడని బాక్స్ లేదా జిప్‌లాక్ బ్యాగ్‌లో ఉంచండి. తద్వారా తేమ, గాలి ప్రవేశించలేవు. అన్నం వండిన తర్వాత ఎంత త్వరగా ఫ్రిజ్‌లో ఉంచితే అంత మంచిది. 1-2 గంటలకు మించకుండా చూసుకోండి. నాలుగైదు రోజులకు మించితే మిగిలిన ఆహారాలు పాడయ్యే ప్రమాదముంది. మీరు అన్నం ఎక్కువ రోజులు నిల్వ చేయాలనుకుంటే ఫ్రీజర్‌లో ఉంచండి. ఇందులో 8 నెలల వరకూ నిల్వ ఉంటుంది. నిల్వ చేసిన ఆహారం మంచిది కాదనే విషయం మర్చిపోకండి.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710